మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల/నారాయణపేట



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో పురోగతి సాధించాలి



ఇందిరమ్మ ఇళ్లపై అదికారులకు ఆదేశాలు జారీచేస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణపు పనుల్లో స్పష్టమైన పురోగతి సాధించేందుకు క్షేత్ర స్థాయిలో పనిచేయాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఇందిరమ్మ ఇండ్ల పురోగతి పై మున్సిపల్ ఎంపీడీవోలు, కమిషనర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలాల వారీగా సాధించిన ప్రగతిపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాకు మంజూరైన 7 వేల ఇందిరమ్మ గృహాల్లో ఇప్పటివరకు 1,078 బేస్మెంట్ దశకు,3,850 మార్క్ అవుట్ దశకు చేరుకున్నాయని తెలిపారు. గతంతో పోలిస్తే ఈసారి మంచి పురోగతి సాధించినప్పటికీ, అదే వేగాన్ని కొనసాగించి మరింత మెరుగైన ఫలితాలు సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల్లో కొంతమంది అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నప్పటికీ, మరికొందరు పనుల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు. ఇలాంటి ధోరణి సహించేది లేదని హెచ్చరిస్తూ, పనులను వేగవంతం చేసి ప్రజలకు ఇళ్లు అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని ఆదేశించారు. ఎంపీడీఓలకు ఇసుక బుకింగ్ కోసం లాగిన్ ఐడీలు అందజేస్తామని, లబ్ధిదారులకు ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకునేలా ప్రోత్సహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, నర్సింగ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, హౌసింగ్ డీ.ఈ. కాశీనాథ్, అన్ని మండలాల ఎంపిడిఒలు,మున్సిపల్ అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలకు మెరుగైన వైద్యం

## ప్రభుత్వ లక్ష్యం

- అత్యవసర సేవలు, ఔషధాల లభ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి...
- వైద్యసిబ్బంది క్రమశిక్షణ, మానవీయ దృక్పథంతో సేవలందించాలి,
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



ఆసుపత్రిని సందర్శించి వైద్యులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని పెద్ద ముద్దునూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలందించాలన్న లక్ష్యంతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పెద్దముద్దునూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందుతున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఆసుపత్రిలో రోగులకు అందుతున్న ఔషధాలు, రికార్డుల నిర్వహణ, శుభ్రత, వైద్య సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూప్రజలకు సరైన వైద్యసేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వ వైద్య సంస్థపై ఉందని, ఎటువంటి – మిగతా3లో..

### గువ్వల కబంధహస్తాల నుంచి

## స్వేచ్ఛ జీవులమయ్యాం

- పదేండ్ల రాజకీయ యాతనకు విముక్తి
- ఆయన్ను కలవాలంటే గుమ్మం ముందే సెల్ ఫోన్ వదిలి వెళ్లాలి...
- రాజకీయ ఓనమాల నుంచి ఎమ్మెల్యేను చేసిన పార్టీకి ద్రోహమా...?
- అచ్చంపేట ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారు..

**వంగూరు,ఆగస్టు 8 ప్రభాతవార్త:** పదేళ్లుగా టిఆర్ఎస్ కార్యకర్తలమైన మేము అచ్చంపేటలోఆయన రాజరికం పాలనలో నరకయాతను అనుభవించాం... మాట్లాడాలన్నా,కలవాలన్న దేశద్రోహుల కన్నా హీనంగా చూసేవారు. క్యాంపు కార్యాలయానికి వెళ్తే ఇంటి గుమ్మం ముందే సెల్ ఫోన్లు బయట వదిలి రావాల్సిన దుస్థితి నుంచి విముక్తులుగా మారాం... ఆయన చెప్పిందే వినాలి...సమస్యను చెప్పుకోవడానికి కూడా అవకాశం ఇవ్వకుండా నమ్మిన కార్యకర్తలపైన విరుచుకపడుతూ చేసిన అరాచకాలకు బానిసలుగా బ్రతికమని, గువ్వల అరాచకం నుంచి ఆగస్టు 3న అచ్చంపేటకు స్వాతంత్రం వచ్చిందని, ఈ స్వేచ్ఛ వాతావరణంలో గువ్వలనీ గువ్వ గుయ్యిమనిపిస్తాం.. నల్లమల ప్రాంతంలో పదేండ్ల రాజకీయ యాతనకు గువ్వల బాలరాజ్ బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయడంతో విముక్తి లభించింది. అధికార దాహంతో అన్ని నేనే అంతా నేనే అనే ధోరణిలో సామాన్య కార్యకర్తల నుంచి మండలాల ప్రాతినిధ్యం వహించే నాయకులను సైతం లెక్కచేయకుండా ఒంటెద్దు పోకడ వలె వ్యవహరిస్తూ అచ్చంపేట టిఆర్ఎస్ కార్యకర్తలను తన రాజరిక పాలనలో బంధీచేసి తన ఇష్టానుసారంగా పాలన కొనసాగించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్భవించిన పార్టీలో కేసీఆర్ వదిలిన బాణం గువ్వల బాలరాజు అని నల్లమల ప్రాంత ప్రజలు హక్కున చేర్చుకొని 2 సార్లు ఎమ్మెల్యేగా గెలిపించి ప్రభుత్వ విప్‌స్థానాన్ని కల్పించిన నల్లమల ప్రాంత కార్యకర్తలను విస్మరించి ఓనమాలు నేర్పిన పార్టీకి ద్రోహం చేసి భారతీయ జనతా పార్టీలో చేరేందుకు సన్నాహాలు చేసుకోవడం గువ్వల బాలరాజు రాజకీయ భవిష్యత్తును సమాధి చేసుకున్నట్లేనని బిఆర్ఎస్పార్టీసభలో కార్యకర్తలు ఆవేదనతో ప్రసంగించారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలోని బీకే ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో అచ్చంపేట ఇన్‌చార్జి, నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బీఆర్ఎస్ సభకు మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి,శ్రీనివాస్,లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, హర్షవర్ధన్‌రెడ్డి, పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్. ప్రవీణ్‌కుమార్‌లు ముఖ్య అతిథులుగా హాజరైన సభలో గువ్వల బాలరాజు గులాబీ పార్టీని వీడడంతో అచ్చంపేట ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నామని బావోద్వేగంతో ప్రసంగించారు. సభ ముగిసిన తరువాత కేసీఆర్ పాటలకు స్టేజ్ మీద కార్యకర్తలు ఎంతో ఉత్సాహంతో డాన్సులు నిర్వహించారు.

**కార్యకర్తల చూపు కేసీఆర్ వైపే...**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి..**



ఎవరు ఉన్న... లేకున్నా కార్యకర్తల చూపు కేసీఆర్ వైపే ఉందని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. అమరుల త్యాగలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత ఎంతోమంది వచ్చిపోయారు కానీ కార్యకర్తలు మాత్రం పార్టీబలోపేతానికి కృషిచేస్తున్నారని,అచ్చంపేట గులాబీ కార్యకర్తలకు మేము అండగా ఉండి వారి సమస్యలు పరిష్కారం చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలకు మోసపోయి కాంగ్రెస్‌కు ప్రజలు ఓట్లు వేశారు.కానీ కేసీఆర్ మీదకోపంతో కాదని,ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు ఆ విషయం ఆర్థమవుతుందని, ఎప్పుడు ఎన్నికలు వస్తాయని ఎప్పుడు కాంగ్రెస్ పార్టీని అధికారం నుంచి దించుదామని ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు.బిఆర్ఎస్ 10 ఏండ్లకాలంలో ఒక్క రైతు ఆత్మహత్యలు లేవని, 18నెలల కాంగ్రెస్ పాలనలో రైతు ఆత్మహత్యలు మొదలయ్యాయని,నీళ్లు ఉండి ఇవ్వలేని సన్యాసి సర్కార్ కాంగ్రెస్ అని దుయ్యాబట్టారు. స్థానిక సమరంలో ఐక్యంగా ఉండి పోరాడి బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు.ఆనాటి కాంగ్రెస్‌పాలనలో తెలంగాణప్రజలు పడిన ఇబ్బంది మళ్ళీ మొదలుఅయ్యాయని, పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులకు మంచి కాలం వస్తుందని, కార్యకర్తలలో ఉన్న స్పూర్తితో రానున్న ఎన్నికల్లో గులాబీ సత్తా చాటుదామని పిలుపునిచ్చారు. మండలాల వారీగా భాద్యత తీసుకొని ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు.

**కార్యకర్తలు కోరుకున్న నాయకుడు పార్టీ మారడం అవివేకం...**

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్...**



తెలంగాణ తెచ్చిన పార్టీని, ఉద్య మ నాయకుడు పార్టీని విడిచి పోవాల్సిన అవసరం లేదని, ఏదైనా సమస్య ఉంటే అధిష్టా నంతో చర్చించి పరిష్కారం చేసుకుంటే బాగుండేదని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కార్యకర్తల ఆధారణ ఉన్న నాయకుడు పార్టీ మారడడం అవివేకమని, ఏ కష్టం లేకుండా రాష్ట్ర ప్రజలను కాపాడుకున్న కేసీఆర్ అయితే అధికారం రాగానే అరాచకాలు మొదలు పెట్టి ఇబ్బందులు పెడుతున్న కాంగ్రెస్ నాయకులపై పోరాడాల్సిన సమయంలో పార్టీకి దూరం కావడం కార్యకర్తలను ఇబ్బందులకు గురించేసినట్లేనన్నారు. కేసీఆర్ పాలనాలలో సబ్బండ వర్గాల ప్రజలు అభివృద్ధి చెందారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయమంటే కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని, స్థానిక ఎన్నికల్లో గులాబీ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. హామీలను విస్మరించి అబద్దాలతో ప్రభుత్వాని నడుపుతున్నారని మాజీ మంత్రి విమర్శించారు.

**నమ్మిన కార్యకర్తలను మోసం చేసిన గువ్వల...**

**మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి**



గువ్వల నా తమ్ముడు లాంటివా డని పార్టీని వీడొద్దని రాజీనామా విషయంలో పునారాలోచన చేయాలని విన్నవించినప్పటికీ నేను ఈ పార్టీలో కొనసాగే ప్రస క్తే లేదని తెగేసి చెప్పారని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.నికార్సైనా నాయకులు,కార్యకర్తలు పార్టీని వీడరని,పార్టీకి వ్యక్తులు ముఖ్యంకాదని పార్టీ శ్రేయస్సు కోసం పనిచేసే కార్యకర్తలే ముఖ్యమని పేర్కొన్నారు. కన్నతల్లి –మిగతా3లో..



సమావేశానికి హాజరైన కార్యకర్తలు

### అనుబంధాల కలయిక,

## ఆత్మీయతకు ప్రతీక

**దశలు మారినా, మారనది అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య అనుబంధం. ప్రేమతో ఓ రాఖీ. మార్కెట్లో నయా రాఖీల సందడి**

**దేవరకద్ర, ఆగస్టు 8 ప్రభాతవార్త:** చిన్నప్పుడు సరదాగా ఆటలు, కాస్త పెద్దాయన పోట్లాటలు... ఇంకాస్త పెద్ద అయ్యాక బాధ్యతలు... ఎదిగే క్రమంలో దశలు మారిన మారనది అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ల మధ్య అనుబంధం మాత్రమే. ఈ బంధాన్ని మరింత బలోపేతం చేసేదే రాఖీ పండుగ. సోదరుడికి రాఖి కట్టిన తోబుట్టువు జీవితాంతం కష్టాల్లో మనకు అండగా ఉంటాడనే నమ్మకాన్ని పొందగలుగుతుందని నేను నీకు రక్ష.... నీవు నాకు రక్ష... మనందరం మన దేశానికి, ధర్మానికి, రక్షా అంటూ కౌకుంట్ల మండలానికి చెందిన మాజీ సర్పంచ్ స్వప్న కిషన్ రావు,అన్నా చెల్లెలు, అక్క తమ్ముళ్ళు,ఒకరికొకరు రాఖీలు కట్టుకుంటున్నారు. ఈ సందర్భంగా ఇంట్లోని చిట్టి తమ్ముడి మీదున్న ప్రేమని, ఉద్యోగం కోసం ఇంటికి దూరంగా ఉన్న అన్నయ్య పైన అనురాగాన్ని తెలియజేసే పండగ రాఖీ పౌర్ణమి. కలకాలం తోబుట్టువులు క్షేమంగా ఉండాలని కోరుకుంటూ అక్కా చెల్లెలు రాఖీకడతారు. ఆ రక్షాబంధంలోనే మమకారాన్నంతటిని రంగరించేందుకు మార్కెట్ అంతా జల్లెడ పట్టేసి ఏటికేడు సరికొత్త రాఖిల్ని ఎంచుకుంటారు. తోబుట్టువుల అనుబంధానికి గుర్తుగా జరుపుకునే రక్షాబంధన్ అంటే అందరికీ ఇష్టమే. ఈ పండగ దగ్గర పడితే కొత్త బట్టలు పిండివంటల మీద కన్నా ఈసారి ఏ రాఖీ కొనాలి.. అంటూ అక్క చెల్లెలు, ఏ బహుమతి ఇస్తే బాగుంటుంది అని అన్నదమ్ములు ఆలోచిస్తుంటారు. అందుకు తగ్గట్టే మార్కెట్లోకి ఎప్పటికప్పుడు ఎన్నో వెరైటీల రాఖీలు, కానుకలు వచ్చేస్తుంటాయి. వాటిలో సోదరుల్ని సర్ప్రైజ్ చేసేవీ ఉనాయి. పది కాలాలపాటు భద్రంగా దాచుకునేవి వచ్చాయి. మన ప్రేమ లాగా మార్కెట్లో విలువైనవి దొరుకుతున్నాయి.



**మార్కెట్లో నయా రాఖీల సందడి...**

**లాకెట్ బంధనం..**

ఎంత విలువైన రాఖీని కొన్నా పండగ తర్వాత పక్కన పెట్టాల్సిందే. అలా కాకుండా చేతికి కట్టిన రక్షాబంధనమే మెడలో వేసుకునేలాను ఉంటే బాగుంటుంది కదా... ఆ ఆలోచనతోనే జ్యువెలరీ దుకాణాల్లో టూ ఇన్ వన్ రాఖీ లాకెట్లను అమ్ముతున్నారు. గొలుసులకు వేసుకునే బంగారు, వెండీ లాకెట్లనే రాఖీలా మారుస్తున్నారు. తోబుట్టువుల అభిరుచికి తగ్గట్టు దేవుళ్ళ రూపాల్ని, పేర్లని, ప్రేమను తెలిపే అక్షరాల్ని రక్షాబంధనాలుగా మార్చి ఇవ్వొచ్చు. రెడీమేడ్ గా ఉన్నవే కాకుండా మనకు నచ్చినట్లు సొంతంగానూ వీటిని చేయించుకోవచ్చు. రాఖీల చేతికి పట్టుకుని ఆ తర్వాత తీసి ఏం చెక్క చెయిన్‌కి వేసుకోవచ్చు.

**రత్నాల రాఖీలు..**

మెరుపులా కాగితాలతో వచ్చే రాఖీలెన్నో మార్కెట్లో కనిపిస్తుంటాయి. కానీ తాము కట్టే రక్షాబంధనం చూడ్డానికి కాస్త అందంగాను, హుందాగాను, ఉండాలనుకుంటారు అక్క చెల్లెలు. బడ్జెట్లోనే ఆ ముచ్చట తీరాలంటే ఈ రత్నాల రాఖీల్ని ఎంచుకోవచ్చు. పచ్చళ్ళు, కెంపులు, ముత్యాలతో ముచ్చటైన డిజైన్లలో లభిస్తాయి.

### గోపన్నపల్లె వాగుకు

## మోక్షమెన్నడో..?

- వర్షాకాలంలో వాగు దాటలేక అవస్థలు
- పద్నాల్గేళ్లుగా పల్లెవాసుల పాట్లు



ఇతరుల సహాయంతో వాగును దాటుతున్న పల్లెవాసులు

**భూత్పూర్,ఆగస్టు 8,ప్రభాతవార్త :** మండలంలో అది ఓ మారుమూల పల్లె.ఎర్రబస్సుకు నోచుకోని గోపన్నపల్లెవాసులు వర్షాకాల మొచ్చిందంటే చాలు పొరుగూరికి వెళ్లాలంటేనే జంకుతున్నారు. పోతుల మడుగు పంచాయతీ పరిధిలోని గోపన్నపల్లెకు రోడ్డుసౌకర్యం లేదు. పల్లెకు చేరాలంటే మధ్యలో వాగు దాటాల్సిందే.పిల్లలు,వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు,మహిళలు వాగు దాటాలంటే ఒకరి సాయం తీసోవాల్సిందే. ప్రభుత్వాలు మారినా,పాలకులు మారినా తమకొరిగిందేమి లేదన్న విమర్శలు పల్లెవాసులు వ్యక్తం చేస్తున్నారు.మామూలు రోజులు –మిగతా3లో..

### కళ్లల్లో కారం కొట్టి

## రూ.3లక్షలు అపహరణ

**పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన రిధి వైన్ షాప్ నిర్వాహకుడు**

**జడ్చర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఓ వ్యక్తి కళ్ళల్లో కారం కొట్టి గుర్తుతెలియని దుండగులు రూ. మూడు లక్షలు అపహరించిన ఘటన జడ్చర్ల మండల పరిధిలోని నక్కలబండ తండా వద్ద గురువారం రాత్రి చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. జడ్చర్ల లోని కొత్త బస్టాండ్ వద్ద రిధి వైన్స్ నిర్వాహకుడు తన విధులు ముగించుకొని వైన్ షాపు మూసేసి గురువారం రాత్రి 10:30 గంటల సమయంలో కొత్త బస్టాండ్ నుంచి మహబూబ్‌నగర్‌కి బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో నక్కల బండ తండా వద్దకు చేరుకోగా వెనకాలే స్కూటీ పైనుంచి వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు అరుణ్ రెడ్డి కళ్ళల్లో కారం చల్లి అతని వద్ద ఉన్న క్యాష్ బ్యాగును దొంగలించారు. బ్యాగులో గురువారానికి సంబంధించిన నగదు రూ.మూడులక్షలతో పాటు వైన్స్‌షాపు షట్టర్‌తాళాలు కూడా ఉన్నాయని ఫిర్యాదులు పేర్కొన్నాడు. కండ్లల్లో కారం చల్లినా కూడా అలాగే వారిని పట్టుకునే ప్రయత్నం చేసిన కూడా తప్పించుకుని వెళ్లారని ఈ సందర్భంగా బాధితుడు పోలీసులకు తెలిపాడు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కమలాకర్ తెలిపారు. సీసీ కెమెరాల ఆధారంగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు.

### యూరియా కొరత

## లేకుండా చూడాలి

**రైతులకు అవసరమైనంత మాత్రమే యూరియా బస్తాలు విక్రయించాలి: జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించిన కలెక్టర్

**వనపర్తి,ఆగస్టు 8 ప్రభాతవార్త :**జిల్లాలో యూరియా కొరత ఏర్పడకుండా మండలాల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని, స్టాక్ పూర్తిగా అయిపోకముందే ఉన్నతాధికారులకు తెలియజేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్‌తో కలిసి అన్ని మండలాల ఎంఏవోలు, ఏఈఓలతో వెబ్ ఎక్స్ ద్వారా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో యూరియా కొరత ఏర్పడకుండా మండలాల వ్యవసాయ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. స్టాక్ పూర్తిగా అయిపోకముందే ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. రైతులకు అవసరమైనంత మాత్రమే యూరియా బస్తాలు విక్రయించాలని, అవసరానికి మించి అదనంగా యూరియా బస్తాలు విక్రయిస్తే ఇబ్బంది పడాల్సి వస్తుందని సూచించారు. కాబట్టి వ్యవసాయ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి –మిగతా4లో..

## తండ్రిని చంపిన తనయుడు



మృతుడు కృష్ణయ్య

**నవాబుపేట,ఆగస్టు 8 ప్రభాతవార్త :** క్షణికావేశంలో రోకలిబండతో కన్న తండ్రిని హత్య చేసిన ఘటన మండల పరిధిలోని కామారం గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కామారం గ్రామానికి చెందిన చిలుక కృష్ణయ్య (50). కొన్ని నెలల క్రితం తన భార్యను హత్య చేసి జైలు జీవితం గడిపి తిరిగి కొన్ని రోజుల క్రితం గ్రామానికి తిరిగి వచ్చిన చిలుక కృష్ణయ్య తన కుమారుడు చిలుక వెంకటేష్ పేరు మీద ఉన్న 30 గుంటల భూమిని తన పేరుపై చేయించాలని తరచూ కొడుకుతో గొడవ పెట్టుకునేవాడు.శుక్రవారం రోజు కూడా భూమి విషయంలో తండ్రి కృష్ణయ్య కొడుకు వెంకటేష్ తో గొడవ పెట్టుకుని కొడుకుపై ఆవేశంతోచేయి చేసుకోగా ఆవేశంతో నిందితుడు అందుబాటులో ఉన్న రోకలి బండను తీసుకొని కొట్టగా తలకు తీవ్రగాయాలయ్యి రక్తస్రావమయి కృష్ణయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. నిందితుడు వెంకటేష్ తన పెద్దనాన్నలైన చెన్నయ్య, సత్యనారాయణలకు తాను నాన్నను హత్య చేశానని తెలిపి అక్కడి నుండి పరారయ్యారు.మృతుడి సోదరుడు చెన్నయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై ఎం.విక్రమ్ తెలిపారు.

## రైతుల పోరాటంలో రాజకీయం వద్దు

- కలిసి పోరాడుదాం.. రైతులకు న్యాయం చేద్దాం
- భూనిర్వాసితులపై అధికారులు నిర్లక్ష్యం విడనాడాలి...
- ముఖ్యమంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి...
- భూములు కోల్పోతున్న రైతులకు ప్రజాప్రతినిధులు అండగా నిలబడాలి
- భూ నిర్వాసితుల సంఘం



మాట్లాడుతున్న భూ నిర్వాసితుల సంఘం

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** భూనిర్వాసితుల సంఘం శుక్రవారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ నందు పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోతున్న రైతుల సమస్యలపై గత 25 రోజులుగా పార్టీలకతీతంగా రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది. అందులో భాగంగా రైతు కుటుంబాలు నిరసనలు ఆయా మండల అధికారులకు వినతూ లు ఇవ్వడం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమాలు జరిగయన్నారు. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టు భూ నిర్వసితుల సంఘం వ్యతిరేకం కాదన్నారు. రైతుల భూములు మార్కెట్ విలువ ప్రకారము ధరలు చెల్లించాలి దీనిపైన ప్రత్యేకమైన కమిటీ ఏర్పాటు చేయాలని ప్రత్యేక డిమాండ్ అన్నారు. అలాగే 2013 భూ సేకరణ చట్టాన్ని తప్పకుండా అమలు చేయాలని. రైతులకు ప్రభుత్వ భూమి విలువ కాకుండా మార్కెట్ విలువ ప్రకారము చెల్లించలాన్నారు. గత ప్రభుత్వం తక్కువ ధర ఇచ్చిందని ప్రస్తుత ప్రభుత్వము ఎత్తిచూపడం గతంలో చేసిన తప్పును తాము చేస్తాం అనడం సరైన పద్ధతి కాదన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి ప్రాంతానికి వచ్చినప్పుడు ఎకరాకు 20 లక్షలు ఇస్తాను అవసరమైతే ఇంకా ఎక్కువ ఇస్తాను ఎవరు అభివృద్ధికి అడ్డుపడవద్దని అన్నారు. ముఖ్యమంత్రి మాటకు విలువ లేకపోవడం చాలా బాధాకర విషయం ప్రస్తుతం జిల్లాలో 14 లక్షల ఎకరా భూమి అమ్మే పరిస్థితిలో ఏ రైతు లేరని ప్రభుత్వం ఇచ్చే 14 లక్షలకు భూ నిర్వాసితులు లక్ష అదనంగా చెల్లిస్తే ప్రత్యామ్నాయంగా భూమికి భూమి ఇప్పించాలన్నారు. భూమి ధర నష్టాన్ని అంచనా వేసే విధంగా కమిటీ వేయాలన్నారు. తరతరాల నుంచి సాగు చేసుకున్న భూమి నేడు త్యాగం చేస్తున్న వారికి సరైన పరిహారం చెల్లించవలసి అవసరం ఉందని భూ త్యాగం చేస్తున్నా రైతు నేడు రైతు భరోసా, బీమా , బ్యాంకు రుణం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ ప్రాంతం రైతుల జీవనోపాధి వ్యవసాయ పొలం అలాంటి రైతుల బాధ వర్ణానీతం అలాంటి రైతుల –మిగతా3లో..

## వేగవంతంగా ఘాట్ రోడ్డు పనులు చెపట్టాలి

### ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపం లో గల శ్రీ కురుమూర్తి స్వామి కొండపైకి ఘాట్ రోడ్డు పనులు ముమ్మరంగా కొనసా గుతున్నాయి. భక్తులు సుల భంగా స్వామి వారిని దర్శించుకు నేందుకు కొండపైకి రోడ్డు మార్గానికి రూ.110కోట్లు మంజూరు కాగా అట్టి పనులను శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి పరిశీలించారు. వేగ వంతంగా ఎలివినేటెడ్ కారిడార్ పనులను చేపట్టాలని కాంట్రాక్టర్, ఆర్ అండ్ బి అధి కారులను ఆదేశిం చారు. ఈ బ్రహ్మోత్స వాలకు ఘాట్ రోడ్డు పనులు సగం పూర్తి కావాలని ఆ దిశగా పనులను ముమ్మరంగా కొనసాగించాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే వెంట దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కథలప్ప, రెండో చైర్మన్ సురేందర్ రెడ్డి, ఆయా గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



ఘాట్ రోడ్డు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

## పాఠశాలలో ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

**కల్వకుర్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**రాఖీ పండుగను పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాల ఆధ్వర్యంలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మీరు మాకు రక్ష... మేము మీకు రక్ష.. మనఅంద రం దేశానికి, ధర్మానికి రక్ష అనే సం దేశంతో కల్వకుర్తి ఆర్డీఓ జనార్ధన్ రెడ్డి, డీఎస్పీ సాయి రెడ్డి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగార్జున, ఎస్ఐ మాధ వరెడ్డి, సబ్ జైలు జైలర్ చంద్రశేఖర్, ఆయా శాఖల సిబ్బంది, జైలు ఖైదీలకు పాఠశాలవిద్యార్థులు రాఖీని కట్టి స్వీట్ తినిపించి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ.. వెలకట్టలేని బంధాలు, అనుబంధాలను గుర్తు చేసేది రక్షాబంధన్ అన్నారు. చిన్నప్పటినుంచే పిల్లలకు దేశభక్తిభావం, బంధాలు, అనుబంధాల వి లువలు తెలియజేయాలని, ఆదిశగా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ ఎస్.సుజితరెడ్డి, ఇంచార్జి కే.శశికళ, పాఠశాల యాజమాన్యం పాల్గొన్నారు.



ఆర్డీఓ జనార్ధన్‌రెడ్డికి రాఖీ కడుతున్న విద్యార్థినులు

## పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**కల్వకుర్తి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**కల్వకుర్తి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గ కమిటీ ఎన్నికను శుక్రవారం పద్మశాలి భవన్‌లో నిర్వ హించారు. ఈసందర్భంగా పద్మశాలి కమిటీ ఎన్నికల అధికారులుగా భావం డ్ల వెంకటేష్, మేకల వెంకటేశం, భా వండ్ల శ్రీను, క్యామమల్లేష్, పున్న సురే ంష్‌ల వ్యవహరించారు. పద్మశాలీ సం ఘం నూతన అధ్యక్షులుగా మేకల రా జేందర్, ప్రధాన కార్యదర్శిగా మాకం రమేష్, కోశాధికారిగా గంజి ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు రాజేం దర్ మాట్లాడుతూ పద్మశాలి సమాజానికి ఎప్పుడు అందుబాటులో ఉంటూ వారి సంక్షేమానికి పని చేస్తానని తెలిపారు. అదే విధంగా రాజకీయాలకతీతంగా అందరి సహకారంతో ముందుకు వెళ్తానని, నాపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన పద్మశాలి కుటుంబ సభ్యులకు ధన్యవాదా లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు నాగుల వెంకటేశ్వర్లు, భావండ్ల మధు, ప్రస్తుత ఉత్సవ కమిటీ కన్వీనర్ గుజ్జరి శ్రీను, కో కన్వీనర్ మాకం నారాయణ, పెద్దలు గంజి మురళి, ముత్యాలు, కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన కమిటీని శాలువాలతో సన్మానించారు.



పద్మశాలి ఎన్నికల అధికారులు,
నూతన కమిటీ సభ్యులు, పద్మశాలీ సంఘం సభ్యులు

## ప్రతి రైతు ఎకరా భూమికి రెండు యూరియా బస్తాలు ఇవ్వాలి

### వీపనగండ్ల వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్

**వీపనగండ్ల, ఆగస్టు 8, ప్రభాతవార్త;** మండలంలోని ఫర్టిలైజర్ డీలర్లు కు వ్యవసాయ అధికారి డా కేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి రైతు కు రెండు బస్తాలు యూరియా ఎకరా కు ఇవ్వాలని ఆయన సూచించారు. శుక్రవారం నాడు కల్వరాళ్ల గ్రామంలో యూరియా స్టాక్‌ను పరిశీలించిన అనంతరం మాట్లాడారు జిల్లా కలెక్టర్ ఆదేశాను సారం రైతులు యూనియన్ తమ పొలాలలో చూసి వాడుకోవాలని ఆయన తెలియజేశారు. యూరియా ఎక్కువగా వాడడం వల్ల రైతుల పొలా లలో యూరియా శాతం పెరిగి తెగు ళ్లు ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన రైతులకు సూచించారు. అందుకోసం జిల్లా కలెక్టర్ ప్రతి రైతుకు రెండు బస్తాల యూరియాను ఇవ్వాలని ఆదేశించడం జరిగింది అని ఆయన తెలిపారు. దానితోపాటు ఫర్టిలై జర్ డీలర్లు కొన్ని నిబంధనలను పాటించాలని అవి పాటించని యెడల ప్రభుత్వము సీరియస్ గా ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి ఫర్టిలైజర్ డీలర్ ప్రతిరోజు అమ్మిన యూరియా యొక్క రైతు వివరాలు రిజిస్టర్లో నమోదు చేయవలెనని ఆయన తెలిపారు. అదే విధంగా యూరియాకు సంబం ధించిన స్టాక్ బోర్డు పై రైతులకు కనిపించే విధంగా ధరలు వ్రాయాలి అని రైతులకు కనిపించే విధంగా బోర్డులు ఉండాలని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు.



గోదాంలో ఉన్న యూరియా మరియు
రిజిస్టర్ను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారి డాకేశ్వర్ గౌడ్

## రాష్ట్రస్థాయిలో సత్తా చాటిన అల్లిపూర్ క్రీడాకారిణి

**చిన్నచింతకుంట, ఆగస్టు 8 ప్రభాతవార్త:**పల్లె స్థాయి నుంచి అథ్లెటిక్స్ క్రీడల్లో మండల, జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో చక్కటి ప్రతిభచాటి అల్లిపూర్ గ్రామాన్ని రాష్ట్రస్థాయిలో నిలిపిన అథ్లెటిక్ క్రీడాకారిణి సుచిత్ర దక్కుతుంది. తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ క్రీడాలో సత్తాచాటి వెండి పతకాన్ని సాధించిన క్రీడాకారిణి టి. సుచిత్రకు అభినందనలు వెల్లువెత్తా యి. ఈ నెల ఆగష్టు 7న జనగాం జిల్లాలోని ధర్మకాంచ మినీ స్టేడియం లో తెలంగాణ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 4వ తెలంగాణ రాష్ట్ర జావెలిన్ త్రో కిడ్స్ అథ్లెటిక్స్ మీట్ 2025 పోటీల్లో సబ్ జూనియర్స్ బాలికల విభాగంలో స్టాండింగ్ బ్రాడ్ జంప్‌లో చక్కటి ప్రతిభ కనబర్చి రెండవ స్థానంలో విజేతగా నిలిచి వెండి పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీ సారంగపాణి చేతుల మీదుగా సుచిత్రకు మెడల్ తో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. గ్రామీణ స్థాయి నుండి క్రీడాలో రాణిస్తు అథ్లెటిక్స్ క్రీడాలో చక్కటి ప్రతిభను కనబరిచి జిల్లా, రాష్ట్రస్థాయిలో సత్తా చాటి రాణిస్తున్న అల్లీపూర్ గ్రామ క్రీడాకారిణి టీ. సుచిత్రను వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ సెక్రటరీ నందిమల్ల శ్రీకాంత్, అథ్లెటిక్స్ కోచ్ నవీన్, తల్లితండ్రులు, గ్రామస్తులు, యువకులు, సుచిత్రకు శుభాకాంక్షలు తెలిపారు.



రాష్ట్రస్థాయిలో వెండి పతకం సాధించిన క్రీడాకారిణి సుచిత్ర

## భక్తిశ్రద్ధలతో శ్రావణ పవిత్ర ఉత్సవాలు

**చిన్న చింతకుంట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండలంలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో కాంచన గుహలో వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి ఆలయంలో శ్రావణ పవిత్రోత్స వాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ పవిత్ర ఉత్స వాలలో స్వామివారికి, ద్వారపాలకులు, అల్వార్లకు 108 కళాశాలతో పంచామృత అభిషేకాన్ని వేద పండితులు శాస్త్రక్తంగా నిర్వహించారు. దేవదేవుడైన శ్రీవారికి పవిత్ర మాలలతో అలంకరించారు. తదనంతరం యాగశాల మండపంలో పూర్ణాహుతి యాగాన్ని వేద పండి తులు భక్తిశ్రద్ధలతో జరిపారు. స్వామివారికి పవిత్రోత్స వాలను ఆలయ అర్చకులు శాస్త్రంగా నిర్వ హించారు. స్వామి వారి పవిత్ర మాలలను ప్రతి ఏటా చిన్నచింతకుంట మండల కేంద్రానికి చెందిన బత్తుల బాలరాజు సమర్పించేవారు. ఈ ఏటా కూడా ఆయన స్వామివారి పవిత్ర మాలలను అందజే శారు. స్వామివారి ప్రధానాలయంలో పవిత్ర మాలలకు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ పవిత్రోత్స వాలలో దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ అర్చకులు వెంకటయ్య, సత్యనారాయణ, అనంత విజయ్, శ్రీనివాసులు, పాలకమండలి సభ్యులు భాస్కరాచారి, బాదం వెంకటేశ్వర్లు, నాగరాజు, కమలాకర్, ఆలయ సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# ఫ్రైడే - డ్రైడే పక్కాగా అమలు కావాలని ఆదేశం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 8 ప్రభాతవార్త:**ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని గ్రామాల్లో అత్యంత పకడ్బందీగా నిర్వహించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం డ్రై డే కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అత్యంత పకడ్బందీగా నిర్వహించాలని, నీరు నిల్వ ఉంచకుండా ప్రజలకు పూర్తిస్థాయిలో ఆశా వర్కర్లు అవగాహన కల్పించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని శ్రీపురం గ్రామాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాలోని కాలనీలను పరిశీలిం చారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. శ్రీపురం గ్రామంలో ప్రతి సంవత్సరం డెంగు కేసులో నమోదవుతున్నాయని, ఈ సీజన్లో ఆరు డెంగ్యూ కేసులు నమోదై పూర్తిస్థాయిలో రికవరీ అయ్యాయని డీఎంహెచ్వో రవికుమార్ నాయక్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు గ్రామంలో చేపడుతున్న చర్యల గురించి ఆరా తీశారు. గ్రామంలోని నీటి నిలువ ప్రాంతాల్లో ఆయిల్ బాల్సులను కలెక్టర్ వేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి ఇంటిని ఫీవర్ సర్వే నిర్వహించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో ప్రతి వారం వారం తప్పనిసరిగా అన్ని నివాస ప్రదేశాలలో ఫాగింగ్ చేయించాలని, ఫ్రైడే డ్రైడే పక్కాగా అమలయ్యేలా చూడాలని గ్రామ కార్యదర్శిని కలెక్టర్ ఆదేశించారు. ఆశా వర్కర్లు గ్రామంలో పర్యటించి ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని అమలు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో డెంగ్యూ, మలేరియా వంటి కేసులు నమోదవ్వకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామంలో డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. జ్వరము , జలుబు, ఒళ్ళనొప్పుల తో బాధపడుతున్న రోగులకు అందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి హబ్ కు పంపించాలని కలెక్టర్ ఆదేశించారు.



డ్రై డేపై అవగాహన కల్పిస్తున్న కలెక్టర్

**మహిళల భద్రతకు సఖి కేంద్రాల సేవలు కీలకం...**

**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

శుక్రవారం జిల్లా కలెక్టరేట్ సమీపంలో ఉన్న సఖి కేంద్రాన్ని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. సఖి వన్ స్టాప్ కేంద్రాల ద్వారా అందించే సేవలపై విస్తృతంగా మహిళలకు అవగాహన కల్పించడానికి కృషి చేయాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. సఖి కేంద్రాన్ని ఆశ్రయించిన వారి వివరాలను కలెక్టర్ పరిశీలించారు. బాధితులకు అందించిన న్యాయ, వైద్య, వసతి ఇతర సదుపాయాల గురించి సఖి కోఆర్డినేటర్ సునీతను అడిగి తెలుసుకున్నారు. జూలై చివరి నాటికి 2343 కేసులు నమోదు చేశామని, 19 కేసులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని, 16 కేసులు విచారణ దశలో ఉన్నాయని సఖి కోఆర్డినేటర్ సునిత కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో మహిళలు మరియు బాలికలు వివిధ రకాల వేధింపులు, హింసలకు గురవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని, వైద్య, న్యాయ, మానసిక, మరియు తాత్కాలిక ఆశ్రయం అందించేందుకు సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తోంది. మహిళల భద్రత మరియు హక్కుల పరిరక్షణకు ఈ కేంద్రం ముఖ్యమైన పాత్ర పోషిస్తోందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం సమాజంలో మహిళలు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ వేధింపులు, హింసల నుండి రక్షణ కల్పించడానికి వారికి అవసరమైన అన్ని రకాల సహాయాన్ని అందించడానికి సఖి వన్ స్టాప్ సెంటర్ కృషి చేస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా సఖికేంద్రం ద్వారా అందిస్తున్న సేవలకు ప్రచారం కల్పించాలని, ప్రతి మహిళకు సఖి కేంద్రం పట్ల అవగాహన వచ్చే విధంగా కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. సఖి వన్ స్టాప్ కేంద్రం ద్వారా బాధిత మహిళకు తక్షణ సహాయంగా కౌన్సిలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక వసతి, న్యాయ సహాయం, పోలీస్ సహాయం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సఖి కేంద్రాన్ని పరిశుభ్ర వాతావరణంలో అన్ని వసతులతో కొనసాగిస్తున్న సిబ్బందిని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అభినందించారు. జిల్లా కలెక్టర్ వెంకట జిల్లా బాలల సంరక్షణ చైర్మన్ లక్ష్మణ్ రావు, సఖి కోఆర్డినేటర్ సునీత, సఖి సెంటర్ సిబ్బంది తదితరులు ఉన్నారు.




సఖీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

## నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలి

**గద్వాలటౌన్, ఆగస్టు8, ప్రభాతవార్త:**నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరం లోపు వారందరికీ ఈ నెల 11 న ఆల్బెండజోల్ మాత్రలు తప్పకుండా వేయించాలని జిల్లా అదనపు కలెక్టర్ నరసింగరావు అన్నారు. శుక్రవారము కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా వ్యాప్తంగా ఈ నెల 11 వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్స వంపై డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, ఆయన మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయసు న్న ప్రతి ఒక్కరికీ నులిపురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలను వైద్య ఆరోగ్యశాఖతో పాటు సంబంధిత ప్రభుత్వ విభాగాలు, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యజమాన్యాలను ఆదేశించారు. పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన వారిలో పోషకాహార లోపం, రక్తహీనత, ఆకలి మందగించడం తదితర ఆరోగ్య సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, అంగన్వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు ఇవ్వబడతాయని, బడి బయట పిల్లలకు కూడా ఈ కేంద్రాలలోనే మాత్రలు తప్పకుండా ఇప్పించాలన్నారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల రీజనల్ కోఆర్డినేటర్లను కార్యక్రమంలో భాగస్వాములుగా చేయాలన్నారు. మాత్రల వలన ఎలాంటి ఆరో గ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల వారికి సగం మాత్ర పొడిచేసి ఇవ్వాలని, రెండు సంవత్సరములు ఆపై 19 సంవ త్సరముల వారందరికీ ఒక పూర్తి మాత్ర నమిలి మింగించాల న్నారు. ఏదైనా కారణంతో 11 వ తేదీన మాత్రలు వేసుకోలేని వారికోసం 18వ తేదీన మాత్రలు వేయడం జరుగుతుందన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా. తన్వీర్ రిజ్వాన డీవార్మింగ్ కు సంబంధించిన అన్ని అంశాలను, యాక్షన్ ప్లాన్, మందులు, ఇత ర అంశాలను అలాగే వివిధ డిపార్ట్మెంట్ల బాధ్యతలను వివరించా రు. ఈ సమావేశంలో జిల్లా వైద్య అధికారి సిద్ధప్ప, జిల్లా పం చాయతీ అధికారి నాగేంద్రం, జిల్లా సంక్షేమ శాఖ అధికారి సునం ద, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి హృదయ రాజు, మున్సిపల్ కమిషనర్ దశరథ్, ఎస్సి కార్పొరేషన్ ఈడీ నిషిత, ఐటిఐ ప్రిన్సి పల్ సత్యనారాయణ, ప్రోగ్రాం ఆఫీసర్ ప్రసూన రాణి, డా. రాజు, మధుసూదన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అధనపు కలెక్టర్ నర్సింగ రావు

## మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు మళ్లీ పునరుద్ధరించాలి

**ఖిల్లా గణపురం, ఆగస్టు 8, ప్రభాతవార్త;** మండల కేంద్రంలో నైట్ హాల్ట్ బస్సు ను ఇటీవల రద్దు చేశారని వెంటనే పునరుద్ధరించాలని స్థా నిక బస్టాండ్ ఆవరణలో శుక్రవారం పలు పార్టీలకు చెందిన నాయ కులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా రాళ్ల కృష్ణయ్య కమ్మరి గోపి మాట్లాడుతూ ఏళ్ల స్థిరపడి నడుస్తూ ఉన్న గణపురం మహబూ బ్నగర్ నైట్ హాల్ట్ బస్సులు ఇటీవల డిపో మేనేజర్ రద్దు చేశారని, దీంతో విద్యార్థులు వ్యాపారస్తులు పలు ఇబ్బందులను ఎదుర్కొంటు న్నారని చెప్పారు. ఉదయం పూట ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు వెళ్లే వారికి , హైదరాబాదు వెళ్లే వ్యాపారస్తులకు ఈ బస్సు అనుకూ లంగా ఉండేదని దీంతో విద్యార్థులు వ్యాపారస్తులు పలుమార్లు డిపో మేనేజర్‌కు రాతపూర్వకంగా వినతిపత్రం అందజేసిన కూడా ఇంతవ రకు పునరుద్ధరించలేదని వెంటనే నైట్ హాల్ట్ బస్సు ను ఏర్పాటు చేయా లని లేదంటే వ్యాపారస్తులు విద్యార్థులతో పాటు అన్ని గ్రామాలకు చెందిన ప్రజలతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం ఏర్పాటు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ రాస్తారోకోతో ఇరువైపులా బస్సులు పలు వాహనాలు ఎక్కడికక్కడ ఆగిపోయాయి అనంతరం పోలీసులు వారికి నచ్చజెప్పి వాహనాలు నడిపించారు . ఈ ధర్నా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సామ్యానాయక్ పాలవాది రాజు, గొడుగు సత్యం, గోనెల శ్రీనివాసులు, క్యామ బాలరాజు, బుచ్చిబాబు గౌడ్, గోపి, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



నైట్ ఆల్ట్ బస్సు కోసం రాస్తారోకో చేస్తున్న దృశ్యం

## మంత్రి అండదండలతో ఆత్మకూరు మార్కెట్ యార్డ్ అభివృద్ధి

**ఆత్మకూర్ ఆగస్టు 8, ప్రభాతవార్త ;** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి అన్నదండలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తక్షణమే చీరలు తీసుకుంటామని ఆత్మకూర్ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ రహమతుల్లా అన్నారు. శుక్రవారం రోజు పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మార్కెట్ కార్యదర్శి శ్రీనివాసులు అధ్యక్షతన నూతన మార్కెట్ కమిటీ పాలకవర్గం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆత్మకూరు మార్కెట్ యార్డు నిరాదరణకు గురి కావడంతో రైతుల రాకపోకలు ఏమాత్రం కొనసాగకపోవడంతో మార్కెట్ యార్డు తీవ్ర నష్టాలకు ఉరికావాల్సి వచ్చిందని భవిష్యత్తులో రాష్ట్ర మంత్రి అండదండలతో మార్కెట్ యార్డును అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే రెండు కోట్ల 85 లక్షల రూపాయల నిధులను విడుదల చేసి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం కోసం ప్రతిపాదనలు పంపినట్లుగా ఆయన తెలిపారు. అంతేకాకుండా మార్కెట్ యార్డులో వ్యాపారం కొనసాగిస్తున్న సభ్యులకు ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున స్థలాన్ని కేటాయించేందుకు సమావేశం తీర్మానం చేసిందని దీంతో పాటుగా నిరాదరణకు గురై మూతపడిన వే బ్రిడ్జి మరమ్మత్తులకు ప్రోత్సాహం ఇచ్చి రైతులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు తక్షణమే చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు సభ్యులు రవికాంత్, బిల్లా కంటి గోవర్ధన్, విష్ణువర్ధన్, వెంకటమ్మ, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి తదితరులతో పాటుగా కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ రహమతుల్లా

## యూరియా కోసం ఎగబడిన రైతులు

**ఆత్మకూర్ ఆగస్టు 8, ప్రభాతవార్త;**మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో యూరియా పంపిణీ చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకున్న రైతులు శుక్రవారం రోజు పెద్ద ఎత్తున తరలివచ్చి యూరియా కోసం ఎగబడడం విశేషం. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా యూరియా కరుతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు గుర్తించకపోవడం మూలంగా యూరియా కొరత ఏర్పడి తాము తీవ్ర ఇక్కడ గురవుతున్నామంటూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ప్రభాత వార్తతో వాపోయారు. అసలే ప్రస్తుత వర్షాకాల సీజన్లో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ప్రధాన ఎడమ కాలువ మరియు రామన్ పాడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ద్వారా వేలాది ఎకరాల్లో వరి నాట్లు వేసుకున్న రైతులకు అందుబాటులో యూరియా లేకపోవడం చేత ప్రైవేటు డీలర్ల వద్ద దాదాపు 20070 రూపాయలకు విక్రయించాల్సిన యూరియాను 400 రూపాయల వరకు కొనుగోలు చేయలేక తాము అవస్థలు పడుతున్నామని ప్రజాప్రతితులు కానీ ప్రభుత్వ అధికారులు కానీ స్పందించి తమకు యూరియా లభ్యమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని పలువు రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆత్మకూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి కేవలం రెండు మూడు రోజులకు ఒకసారి మాత్రమే ఒక లారీ చొప్పున యూరియా సరఫరా ప్రభుత్వం చేస్తున్న తరుణంలో స్థానిక అధికారులు కూడా ఏమీ చేయలేని స్థితిలో ఎకరాకు ఒక బస్తా చొప్పున మాత్రమే పాసుబుక్కు ఆధారంగా యూరియాను పంపిణీ చేస్తున్నామని ఆత్మకూర్ పిఏసిఎస్ అధ్యక్షులు గాడి కృష్ణమూర్తి కార్యదర్శి నరేష్ ప్రభాతవార్తకు తెలిపారు ఇప్పటికైనా అధికారులు స్పందించి వరి నాట్లు ముదిరిపోకముందే యూరియాను తగిన విధంగా సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.



యూరియా కోసం ఎగబడిన రైతాంగం

'వార్త' ఎఫెక్ట్

## అందుబాటులో యూరియా

**భూత్పూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** భూత్పూర్‌లో యూరియా కొరత పేరిట యూరియా కొరతపై వార్త ప్రచురితమైన నేప థ్యంలో స్పందించిన అధికారులు భూత్పూర్ మూడు ప్రాంతాల లో యూరియాను అందుబాటులో ఉంచారు.

## పనుల పరిశీలన. .

**-తహసీల్దార్ మురళి మోహన్**



పనులను పరిశీలిస్తున్న తహసీల్దార్ మురళి మోహన్

**వంగూరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:**రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి సొంత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను తహసీల్దార్ మురళి మోహన్, ఎంపీడీఓ బ్రహ్మచారిలు పరిశీలిం చారు. పనులలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా నా ణ్యత లోపించకుండా చేయాలని సూచించారు. అభివృద్ధి పనుల నిర్వహణలో ఎలాంటి జ్యాప్యం లేకుండా త్వరగాపూర్తిచేయాలని పేర్కొన్నారు. పనులను నాణ్యతతో నిర్వహించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట ఆర్ఐ శేఖర్ ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే

**గద్వాలటౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలోని ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల టౌన్ వివిధ వార్డ్ లకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అందజేశారు. సీఎం సహా యం నిధి ద్వారా 13 మంది లబ్ధిదారులకు 7లక్షల 42 వేల 500 రూపాయలు మంజూరు కావడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రా మన్ గౌడు, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి వేణుగోపాల , మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీకౌన్సిలర్స్ మురళి, శ్రీను ముదిరాజ్, నరహరి గౌడ్, రిజ్వాన్, సుదర్శన్, నాగులుయాదవ్ ఆలయంకమిటీ డైరెక్టర్ వెంక టేష్, ధర్మనాయుడు, గంటరమేష్, రామాంజనే యులు, నాగేంద్ర యాదవ్, లక్ష్మన్న, ఓం ప్రకాష్ ,తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి వెల్కిచర్లలో కూలిన మిద్దె

**భూత్పూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త :** గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి జనజీవనం అతలాకుతలం అయింది. మండ లంలో పలు గ్రామాల్లో మట్టిఇళ్లు కూలిపోయాయి. మిద్దెకూలి వెల్కిచర్ల గ్రామం దళిత కుటుంబానికి చెందిన దేవరకొండ నర్సింహ మిద్దెకూలి నిరాశ్రయుడయ్యాడు. నిరుపేద దళిత కుటుంబానికి చెందిన నర్సింహకు తక్షణం ఇల్లు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు యాదయ్య ఇతర దళిత సంఘాల సభ్యులు శుక్రవారం భూత్పూర్ తహశిల్దార్ కిషన్‌నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు.

## నేడు ప్రపంచ ఆదివాసి దినోత్సవం

### జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.జనార్దన్

**మహబూబ్‌నగర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా గిరిజన సంక్షేమ శాఖఆధ్వర్యంలో గిరిజన బాలురవసతిగృహం, బోయపల్లి రోడ్, మహబూబ్‌నగర్ నందు ఉదయం11.30గంటలకు ప్రపంచ ఆ దివాసీదినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లాగిరిజన సంక్షే మఅధికారి కె.జనార్దన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకు చెంది న అన్ని ఆదివాసీనాయకులు, మేధావులు, యువతి యువకులు, ఉద్యోగులు, రాజకీయనాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన ఈ ప్రకటనలో తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**అడ్డాకుల, ఆగస్టు 8 ప్రభాతవార్త :** అడ్డాకుల జాతీయ రహదారి స్నేహ చికెన్ పరిశ్రమ ఎదురుగా గుర్తు తెలియని వాహనం ఢీ కొని గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందాడు. వివరాలుకు వెళ్తే గురు వారం రాత్రి 10గంటల సమయంలో వనపర్తి నుంచి అడ్డాకుల వైపు అతను నడుచుకుంటూ వెళ్తుండగా కర్నూల్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. గాయపడిన వ్యక్తిని అంబులెన్స్‌లో తీసుకెళ్తుండగా అప్పటికే మృతి చెందాడు. అతని వయస్సు సుమారు 45 సంవత్సరాలు ఉండవచ్చు.. అతను తెల్ల చెక్స్ అంగీ, బ్లూ జీన్స్ పాయింట్ ధరించాడు.. ఎవరైనా తెలిసిన వారు బంధువులు మృతదేహం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో కలదు ఆచూకీ తెలిసిన వారు. అడ్డా కుల పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీని వాస్ ఫోన్ నెంబర్ :8712659353 సంప్రదించగలరు.

# గువ్వల కబంధహస్తాల నుంచి స్వేచ్ఛ జీవులమయ్యాం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

లాంటి బిఆర్ఎస్ పార్టీకి, నమ్మిన కార్యకర్తల ఎన్నికల సమయంలో పార్టీని వీడటం కార్యకర్తలకు అన్యాయం చేసినట్లేనని,కార్యకర్తలు సమయం కోసం వేచిఉంటారని కార్యకర్తల సహనాన్ని పరీక్షించవద్దని నమ్మకద్రోహం చేసిన నాయకులకు ఓటమి రూపంలో కార్యకర్తలు బుద్ధి చెబుతారని ఆయన గుర్తు చేశారు. పార్టీలో అందరూ తప్పులు చేస్తుంటారు కానీ ఆ తప్పులను సరిచేసుకొని కార్యకర్తలతో కలిసిపోవడమే నాయకుల లక్షణమని ఆయన గుర్తు చేశారు.

**గువ్వల పార్టీ మారడం దురదృష్టం : మాజీ మంత్రి లక్ష్మారెడ్డి**



ఆనాటి కాంగ్రెస్ పాలనలో ఉమ్మడి పాలమూరు జిల్లా వెనుకబడిందని, అందులో అచ్చంపేట పూర్తిగా అభివృద్ధికి నోచుకోలేకపోయిందని మాజీ మంత్రి లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నాయకుడు ఎవరు ఉన్న కార్యకర్తలకు భరోసా కల్పించే విధగాఉండాలి. 70ఏళ్ల పాలనలో ఎలాంటి మౌళిక సదుపాయలు కల్పించని కాంగ్రెస్.. ఇప్పుడు ఎదో ఉద్ధరిస్తారని ఊరిస్తున్నారు.నీళ్ల,నిధులు,నియామకాలు,కేవలం 10ఏండ్ల పాలనలో చేసి రాష్టాన్నిఅభివృద్ధి చేశాం.రైతు బాగుంటేనే దేశం బాగుంటుందనే ఆలోచన చేసిన కేసీఆర్ రైతుల కోసం రైతు బంధు, రైతు భీమా పెట్టి ఆదుకున్నారని ఆయన సూచించారు. ఎందరో వచ్చారు పోయారు కానీ గువ్వల పార్టీ మారడం దురదృష్టం.

**కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకునే బాధ్యత మాదే : కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**



కార్యకర్తలను కంటికి రెప్పలాగా కాపాడుకునే బాధ్యత మాపై ఉందని కల్వకుర్తి మాజీ జైపాల్ యాదవ్ పేర్కొన్నారు. అచ్చంపేట, కల్వకుర్తి రెండు కవల పిల్లలని, నిర్లక్ష్యం చేయకుండా కాపాడుకుంటే మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వంఏర్పాటవుతుందన్నారు.గువ్వలకు స్థానికులు కాకపోయినా... అచ్చంపేట ప్రజలు హక్కున చేర్చుకొని రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు.ఆ విషయం మరిచి పార్టీని, అచ్చంపేట ప్రజలను విడిచిపోవడం గువ్వలదురదృష్టమన్నారు.కొంతమంది నాయకులు పార్టీని నమ్ముకుంటారు.కానీ కొందరు అమ్ముకుంటారు... అలాంటి వాళ్ళు పార్టీని విడిచి పోతారు. రాష్టంలో కొనసాగుతున్న కాంగ్రెస్ రాక్షస పాలనను తరిమికొట్టెందు ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

**గువ్వల నీకు న్యాయమా... : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



నల్లమల్లలో ఓనమాలు నేర్చుకున్ననాకు అదే ప్రాంతంలో ఎంపీగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించింది. బిజెపి కాంగ్రెస్ రెండు కూటమిగా ఏర్పడి బిఆర్ఎస్ మీద దండ యాత్ర చేస్తున్న సమయంలో గువ్వల పార్టీని వీడి కార్యకర్తలకు అన్యాయం చేస్తున్నారు. నల్లమల్ల ప్రజలు అమాయకులు కాదు చిరుతలు ఉన్నాయి. అచ్చంపేట కార్యకర్తల జోష్ గువ్వలకే కాదు రాష్ట్ర రాజకీయానికే వార్నింగ్ ఇస్తున్నారు. ప్రాణమిచ్చే కార్యకర్తలను వదిలి బీజేపికి పోతే మనం పోవాలా... బంగారు తెలంగాణగా మార్చిన కేసీఆర్ ను చూసి పార్టీలోకి వచ్చాను.నాకు ఎంపీ సిట్ ఇస్తేనే వస్తా అని ఏనాడూ చెప్పలేదు..ఇప్పుడు నామీద గువ్వల ఎందుకు నిందలు వేస్తున్నారో అర్థం కావడం లేదు. బిఆర్ఎస్‌కు భవిష్యత్తు లేదన్నారు. ఇక్కడ కనిపిస్తున్నది బిఆర్ఎస్ భవిష్యత్తు కదా..అచ్చంపేటలో జరుగుతున్న కాంగ్రెస్ పార్టీ అరాచకాల నుంచి కార్యకర్తలను కాపాడుకోని, రాష్టంలో కాళేశ్వరం మీద జరుగుతున్న కుట్రలను ఎదురకోవాల్సి నసమయంలో పార్టీ మారుతారా...కార్యకర్తలు ఏడుస్తుంటే వారిగోడు పట్టించుకోకుండా వదిలేసి పోతావా..నీకున్యాయంగా ఉందా బాలరాజు అని పేర్కొన్నారు. పార్టీ నాయకుడి కోసం కాదు.కార్యకర్తల కోసమని ఆయనహితవుపలికారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు పోకల మనోహర్, మాజీ మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, శ్రీకాంత్ భీమా, తులసిరాం, కరుణాకర్‌రావు,అచ్చంపేట మండలఅధ్యక్షులు పర్వతాలు,పట్టణ అధ్యక్షులు రమేష్‌రావు, వంగూరు మండల నాయకులు గణేష్ రావు, నరేందర్ రావు, కల్వకుర్తి మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ విజయ్‌గౌడ్, మందరాజేందర్‌రెడ్డి, శ్రీపతిరావు, ప్రవీణ్ రెడ్డి, ఎలగౌడ్, పుల్లయ్య యాదవ్, అంజి, కర్ణాకర్‌రెడ్డి, లక్ష్మణ్, అంకు సురేందర్,దేవా,డిండి బాలస్వామిగౌడ్, జైపాల్‌రెడ్డి ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ లక్ష్యం

**మొదటి పేజీ తరువాయి భాగం..**

అలసత్వానికి తావు లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ఆసుపత్రులలో ఔషధాల లభ్యత, పరీక్షలపరికరాల పనితీరు,అత్యవసర సేవల అందుబాటుపై ప్రత్యేక దృష్టి సారించాల్సిందిగా వైద్య అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో శుభ్రత లోపించిన కొన్ని ప్రాంతాల్లో తక్షణమే చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్యసిబ్బందికి డ్యూటీ సమయంలో క్రమశిక్షణ పాటించాలని, రోగుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాల్సిన అవసరాన్ని కలెక్టర్ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రాథమిక ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మౌళిక వసతులతో నిష్ణాతులైన వైద్య నిపుణులు సిబ్బందితో రోగులకు మెరుగైన సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా ప్రజలకు ఇంకా మెరుగైన సేవలు అందించేందుకు ఆసుపత్రులలో వసతులపై ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# రైతుల పోరాటంలో రాజకీయం వద్దు

**మొదటి పేజీ తరువాయి భాగం..**

పైన అధికారులు ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారు భూ సేకరణ చట్టం ప్రకారం మొదటగా భూముల రికార్డులను సరి చేయాలి కొంతమంది రైతులకు ఎక్కువ భూమి ఉన్న లిస్టులో మాత్రం అధికారులు తక్కువ చూపిస్తున్నారు ఇది సరైన పద్ధతి కాదన్నారు. అమాయకపు ప్రజలను భయభ్రాంతులకు గురి చేయడం ప్రభుత్వ నుంచి వచ్చే సంక్షేమం పథకాలు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు నిలిపివేస్తామని రైతులను భయపెట్టి భూములు గుంజుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. అధికారులు పోలీసులతో బెదిరిస్తూ బలవంతంగా పూసేకరణ చేయాలని చూసిన మొత్తం ప్రాజెక్టుకు 1957 ఎకరాలు అవసరమున్న ఇప్పటికీ కనీసం 100 ఎకరాలు సేకరించకపోవడం తద్వారా రైతులు భూమిని పోగొట్టుకోవాలనే ఆలోచనలో లేరని అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు అర్థం చేసుకోవాలన్నారు ప్రజా ప్రతినిధుల తరపున కూడా రైతుల పక్షాన నిలబడాలన్నారు రైతుల నుంచి బలవంతంగా సంతకాలు చెక్కులు ఇచ్చే ఆలోచన చేసే కన్నా ముఖ్యమంత్రి ఒప్పించే ఆలోచన ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. రైతులు న్యాయమైన పోరాటం చేస్తుంటే పోలీసులు కూడా అతి ఉత్సవం చూపిస్తుంది ఇది సరైనది కాదన్నారు. ఈ ప్రాంతానికి 69 జీవో నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకమే సరైంది దీని ద్వారానే రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. రాజకీయాలకు అతీతంగా దీక్షలు నడుస్తున్నప్పుడు ప్రత్యేకంగా మరో దీక్ష నడిపించడం సరైనది కాదేమో అని ఇట్టి విషయాన్ని మాజీ శాసనసభ్యులు గ్రహించాలని కోరుతున్నామన్నారు. ముఖ్యమంత్రి తన కొడంగల్ రైతులకు 20 లక్షలు , ఇళ్ల స్థలాలు మూడు లక్షలు అదనంగా కంపెనీ వాళ్ళతో చెల్లిస్తున్నట్లు సమాచారం కొడంగల్ కే ముఖ్యమంత్రి కాకుండా అన్ని ప్రాంతాలను ఒకే దృష్టితో చూడాలని కోరుతున్నమన్నారు. రైతుల న్యాయమైన పోరాటాన్ని పక్కదారిపట్టించే కొన్ని శక్తులు పనిచేస్తున్నాయి కొట్లాడి సాధించుకున్న ప్రాజెక్టు డైరెక్టర్ ప్రయత్నం చేయొద్దని ప్రాజెక్టుకుఎంత ముఖ్యమోరైతులకు అంతే ప్రాధాన్యత ఇస్తూ రైతుల మాయమైన డిమా ండ్ల కై కలిసికట్టుగా ప్రభుత్వాలు మార్పు వచ్చే విధంగా పోరాటం చేయాలని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.కార్యక్రమంలో భూనిర్వసితుల సంఘం గౌరవఅధ్యక్షులు వెంకటరామిరెడ్డి,జిల్లా అధ్యక్షులు మశ్చేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు జిల్లాకార్యదర్శిబల్‌రామ్ భూనిర్వాసితుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ధర్మరాజుగౌడ్ పాల్గొన్నారు.

# గోపన్నపల్లె వాగుకు మోక్షమెన్నడో..?

**మొదటి పేజీ తరువాయి భాగం..**

నడిచేందుకు మట్టిరోడ్డేగతి.అయితే వర్షాకాలమొచ్చిందంటేచాలు పల్లెవాసులు జంకుతున్నారు. యాభయ్యేళ్ల క్రితం వాగు వస్తే ఎద్దలబండ్లలోను,పశువుల తోకలు పట్టుకుంటూ,యువకుల చేయిపట్టుకునో వాగు దాటేవారు.పద్నాల్గేళ్ల క్రితం గత టీడీపీ హయాంలో గత ఎమ్మెల్యే సీతాదయాకర్‌రెడ్డి పల్లెవాసుల అవస్థలు చూడలేక 2011లో నాటి పోతులమడుగు సర్పంచి ఇతర నాయకుల అభ్యర్థన మేరకు ట్రాక్టర్‌లో వాగుదాటుతూ పల్లెవాసుల పాట్లను గుర్తెరిగి తక్షణం రు.10లక్షల నిధులు మంజూరు చేయించి కాజ్‌వే నిర్మాణానికి సహకరించారు.పద్నాల్గేళ్ల క్రితం వేసిన కాజ్‌వే బ్రిడ్జె పల్లెవాసులకు కొంతమేలు కల్గించినప్పటికీ పైనుంచి ఎక్కువ వరద పాటు వచ్చినప్పుడు మాత్రం రాకపోకలు బంద్ అయ్యే ప్రమాదమేర్పడింది.అయితే గతేడాది ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వాగు పొంగి వరద ఉధృతి పెరగడంతో ఎమ్మెల్యే జీఎంఆర్‌కు తమ గోడు వెలిబుచ్చుకోగా, స్పందించిన ఉధృతంగా ప్రవహించే వాగును వీక్షించిబ్రిడ్జి నిర్మాణానికిరు. మూడున్నర కోట్ల నిధుల అంచనాకు ఆమోదం తెల్పినట్లు గ్రామస్తులు తెలిపారు.వాగు కాజ్‌వే కూడా వరద ఉధృతికి కొన్ని చోట్ల గండ్లు పడగా తక్షణం రు.90వేలు మంజూరు చేశారు.గతేడాది ఎమ్మెల్యే గనివోళ్ల మధుసూధన్‌రెడ్డి(జీఎంఆర్),జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి ఇతర అధికారులు పొంగి పారుతున్న వాగును సందర్శించారు.గురువారం సాయంత్రం కురిసిన భారీ కుంభవర్షంకారణంగా ప్రస్తుతంగోపన్నపల్లెవాగు ఉధృతంగా ఉప్పొంగి పారుతోంది.దీంతో పల్లెవా సులరాకపోకలకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.ఇకనైన సంబంధిత అధికారులు,ఎమ్మెల్యే జీఎంఆర్ స్పందించి తక్షణం వాగుపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని పల్లెవాసులు కోరుతున్నారు.

# పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

**నారాయణ పేట, ఆగస్టు8 ప్రభాతవార్త:** నారాయణపేట మండలం పరిధిలోని కోటకొండ గ్రామంలో ప్రజలు తమ ఇంటి పరిసరాలు చుట్టుపక్క పరిసరాలు ఎప్పటికి అప్పుడు శుభ్రంగా ఉంచుకొని ఇంటి దగ్గర ఉన్న డ్రమ్ముల్లో మిగతా దాంట్లో నీటిని శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు డా. మంజూరు హమ్మద్ గ్రామపంచాయతీ కార్యదర్శి చాణిక్య రెడ్డి సూచించారు అదేవిధంగా గ్రామంలోని గొల్లగేరి బొడ్రాయి వీధి లో పరిసరాలను పరిశీలించి డ్రైడే మరియు ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసలే వర్షాకాలం కాబట్టి ప్రజలందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు ప్రబలించే అవకాశాలు ఉన్నాయని కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరస్వతి, ఆశ వర్కర్ కల్పన, అంజమ్మ, బిల్ కలెక్టర్ నరసింహ, పంచాయతీ కార్మికులకు కిష్టప్ప సాయిలు పాల్గొన్నారు.

# 42శాతం బీసీ రిజర్వేషన్లు సాధించే వరకు పోరాటం

**■ ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ వెంకటేశ్**



మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘ అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ వెంకటేశ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు8 ప్రభాతవార్త :** 42 శాతం బీసీ రిజర్వేషన్లు సాధించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సంఘం అధ్యక్షులు, కాంగ్రెస్ నేత ఎన్పీ వెంకటేశ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్‌లు బీసీలను మోసం చేసే పార్టీలు అని ఆరోపించారు. గతంలో హడావిడిగా ఒక్కనెలలోనే 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను కేంద్రం ప్రభుత్వం తీసుకొచ్చిందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి ఢిల్లీకి పంపినా ఎందుకు చేయడం లేదని బీజేపీ నాయకులకు ప్రశ్నించారు. ఈడబ్ల్యూఎస్ పై ఉన్న ప్రేమ బడుగులపై లేదా అని అన్నారు. ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఢిల్లీలో జరిగిన ధర్నాకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గం నుంచి తరలివెళ్లినట్లు తెలిపారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో బీసీ రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తామని అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ బీసీలందరూ ఏకమై ధర్నాకు వెళ్లడం జరిగిందన్నారు. బీసీలకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో రాహుల్ గాంధీ ఆలోచన మేరకు సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఢిల్లీలో జరిగిన ధర్నాకు ఇండియా కూటమి ఎంపీలు పాల్గొని మద్దతు తెలిపినట్లు తెలిపారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహారెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకుమార్ గౌడ్, మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోతున్న రైతులను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలి

**■ రైతు సంఘం జిల్లా నాయకులు డి.చెన్నయ్య**



మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా నాయకులు డి.చెన్నయ్య

**నారాయణపేట టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** నారాయణపేట కోరంగంలో ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా నాయకులు చెన్నయ్య, సంతోష్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని నారాయణపేట జిల్లా కేంద్రంలోని కేంద్రంలోని తెలంగాణ రైతు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెనుకబడిన నారాయణపేట జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత జిల్లా వాసిగా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతాంగానికి సాగునీటి గోస తీర్చేందుకు చేపట్టిన మక్తల్ నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధరకు అనుగుణంగా రైతులతో చర్చించి అన్ని విధాలుగా మేలు చేసేలా న్యాయమైన పరిహారం ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతం సస్యశ్యామలం కావడం కోసం రైతులు తమ భూములను త్యాగం చేస్తుంటే ప్రభుత్వం సరైన పరిహారం ఇవ్వడంలో మొండి వైఖరి ప్రదర్శించడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు. రైతులతో బలవంతంగా భూసేకరణ చేపడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు భూనిర్వాసితులకు న్యాయం చేసే వరకు తెలంగాణ రైతు సంఘం అండగా ఉంటుందని రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో రైతాంగాన్ని ఐక్యం చేసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య., హనుమంతు, కురుమూర్తి, రాము తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను వెంటనే శిక్షించాలి



మాట్లాడుతున్న అంబేద్కర్ యువజన సంఘం నాయకులు

**ఊట్కూర్, ఆగస్టు8 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండలంలోని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు కొక్కు శంకర్, ప్రధాన కార్యదర్శి కొండన్ భరత్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా, మక్తల్ మండలం, రుద్రసముద్రం గ్రామంలో నిన్న రాత్రి కరెంట్ లేని సమయంలో గుర్తు తెలియని దుండగులు మనభారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం జరిగింది. దళిత వ్యతిరేక శక్తుల దాడిలో అంబేద్కర్, చూపుడు వేలును విరగోట్టడం,మొహం,తల మీద చెప్పులతో కొట్టి రాక్షస ఆనందాన్ని పొందిన దుండగులు. ఇదే రుద్ర సముద్రం గ్రామంలో అంబేద్కర్, విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఇది రెండవసారి ఈ విధంగా అంబేద్కర్, విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు మొదటిసారి ధ్వంసం చేసినప్పుడు ఆ గ్రామానికి చెందిన అంబేద్కర్ యువజన సంఘం, నాయకులు మక్తల్ పట్టణపోలీస్ స్టేషన్లో ఫిర్యాదు ఇచ్చినప్పటికీ కూడా అధికారులు అక్కడ ఎలాంటి రక్షణ చర్యలను చేపట్టక పోవడం, కనీసం రక్షణగా సీసీ కెమెరాలన కూడా ఏర్పాటు చేయకపోవడం వల్లనేమరోసారి యదేచ్ఛగా భారతరత్న డా అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు తక్షణమే డా.బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను గుర్తించి, అరెస్టు చేసి ఎస్సీఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని ధ్వన్సం అయిన అంబేద్కర్, విగ్రహం యొక్క చూపుడు వేలును సరి చేయాలని లేని పక్షంలో జిల్లా మొత్తం పెద్దఎత్తున ఉద్యమాలు చేయడానికి అయిన వెనుకాడబోమని హెచ్చరిస్తున్నం. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు కొక్కు నర్సింహ, మాజీ అధ్యక్షుడు హనుమంతు,సామాజిక కార్యకర్తనారాయణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# తీరనున్న తాగునీటి కష్టాలు

**- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి**



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు మంచినీటి కష్టాలు తీరనున్నాయని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి అన్నారు. అమృత్ 2.0పథకంలో భాగంగా నాగర్‌కర్నూల్ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా శుద్ధ తాగునీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అమృత్ పథకం కింద రూ.36 కోట్ల రూపాయలతో భారీ వాటర్ ట్యాంకలు, పైప్‌లైన్‌లే అవశ్యకతల పనులు వీటి నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సమీపంలో శంకుస్థాపనచేసి పనులకు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నీటి కోసం ఇబ్బంది లేకుండా చూడడం తన బాధ్యత అని అన్నారు. అమృత్ పథకం కింద చేపట్టిన ఈ ప్రాజెక్టు, నాగర్‌కర్నూల్ పట్టణాన్ని నీటి సమస్యల శాశ్వతంగా తీరని ఉన్నాయని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణరావు, గ్రంథాలయ చైర్మన్ రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కఠినత్వం చాటున మానవత్వం

**అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించిన కానిస్టేబుల్**

**బిజినేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** లా అండ్ ఆర్డర్‌ను కాపాడే పోలీసులకు కఠినత్వంతో పాటు మానవత్వం కూడా ఉంటుందని ఓ సివిల్ పోలీస్ కానిస్టేబుల్ నిరూపించారు. పోలీసులంటే దండించేవారు కాదు, దయాగుణం కలిగిన వారని మరోసారి నిరూపితమైంది. ఓఅనాథ శవానికి బిజినేపల్లి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ జితేందర్ అంత్యక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటుకున్నారు.వట్టెం శివారులోని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వెంకటాద్రి రిజర్వాయర్‌లో బుధవారం రాత్రి గురు తెలియని ఓ వ్యక్తి శవం లభించింది. గ్రామ అధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతని వద్ద వివరాలేమీ లభించకపోవడంతో ఎస్ఐ శ్రీనివాస్ ఆవ్యక్తి ఫొటోతో పత్రికల్లో ఓప్రకటన ఇచ్చారు. శవం గురించి ఎవరూ రాకపోవడంతో అంత్యక్రియలు జరిపించాలని ఎస్ఐ నిర్ణయించారు.స్మశాన వాటికలో కానిస్టేబుల్ జితేందర్ సొంత ఖర్చులతో అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహించి తమ సహృదయతను చాటుకున్నారు. ఖాకీలు అంటే కర్కశత్వమే అనే నానుడి నిజం కాదని తమకు మనసు ఉంటుందని చేతల్లో చూపారని మండల ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు కానిస్టేబుల్‌ను అభినందించారు.



అనాథ శవానికి అంత్యక్రియలు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జితేందర్

# ఐటిఐ ఏటీసీలలో ప్రత్యక్ష ప్రవేశాలు

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు8 ప్రభాతవార్త:** ఐటిఐ ఏటీసీలలో ప్రత్యక్ష ప్రవేశాలు ఈ నెల28 వరకు నేరుగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ ఎస్. గోపాల్‌నాయక్ తెలిపారు.దరఖాస్తులు చేయని వారు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకుని అదే రోజు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేసుకుని అడ్మిషన్లు పొందవచ్చని 1,2 వ దశ అడ్మిషన్లలో సీట్లు పొంది రిపోర్ట్ చేయని వారు కూడా హజరు కావచ్చని అన్నారు.ఏటీసీలోలో నూతనంగా ఏర్పడిన ట్రేడ్లు సీఎన్‌సీ మిషన్ టెక్నిషియన్ , మెకానిక్ ఎల్రక్టిక్ వెహికిల్ ఇంజనీరింగ్ డిజైన్ టెక్నిషియన్ వర్చువల్ అనలైసిస్‌అండ్ డిజైనర్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానుఫ్యాక్చరింగ్, మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ అండ్‌ఆటోమేషన్ అర్హులైన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నులిపురుగులపై అవగాహన సదస్సు

**మద్దూర్, ఆగస్టు8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూర్ పట్టణ కేంద్రంలో స్థానిక ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో రహిమతో దిన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈనెల 11వ తేదీ రోజు జరిగే ఈ కార్యక్రమం పై అంగన్వాడీ కార్యకర్తలు అధికారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని డా.శ్రీలత తెలిపారు.ఎంపీఒ రమణ, హెల్త్ సూపర్వైజర్స్ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా భీమ్ చందర్‌గౌడ్

**నారాయణపేట టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** నారాయణపేట గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులుగా భీం చందర్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షురాలు డా. సురేఖ రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో గణేశ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా భీమ్ చందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా ఆశప్ప, ఉషనప్ప, చెన్నారెడ్డి, సైదప్ప, విద్యాధర్ దీక్షిత్, ప్రధాన కార్యదర్శిగా మిర్చి వెంకటయ్య, కార్యదర్శులుగా టక్ చందు, రాఘవేంద్ర, రాజేష్, విజయ్, కిరణ్‌లతో పాటు కోశాధికారి రఘుతో బాటు సభ్యులను ఎన్నుకున్నారు.రాబోయే శ్రీకృష్ణ జన్మాష్టమి, గణేష్ ఉత్సవాలను గతంలో కంటే రెట్టింపుగా హిందూ బంధువులం అందరం కలిసి నిర్వహిద్దామని తెలిపారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి కన్న శివకుమార్, బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ వడ్లశ్రావణ్ కుమార్,నగర అధ్యక్షులు మురళీ భట్టడ్, కార్యదర్శి కడుదాస్ ప్రవీణ్ కుమార్, బజరంగ్ దళ్ నగర అధ్యక్షులు నీరటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్

**నారాయణపేటప్రతినిధి, ఆగస్టు8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లాలో ఉన్న విద్యార్థుల కోసం ఈ నెల 11 తారీఖు ఉదయం 10.00 గంటలకు ప్రభుత్వ బాలికల ఐటిఐ. , పిల్లలమరిరోడ్ , మహబూబ్‌నగర్‌లో ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ నిర్వహించబడుతుంది. పరిశ్రమలో వాస్తవ ఉద్యోగ పరిస్థితులను అవగాహనా చేసుకునే అవకాశం ఉపాధి చూపబడునని అప్రెంటీస్షిప్ చేసే కాలంలో నియమ నిబంధనల ప్రకారం స్టైఫండ్ చెల్లించడం జరుగుతుందని ప్రభుత్వ బాలికల ఇ.టి.ఇ. ప్రిన్సిపాల్ ఎస్ . గోపాల్ నాయక్ ఒక ప్రకటనలో తెలియజేసారు.మిగతా వివరాలకోసం 83742 50330 నెంబరును సంప్రందించలన్నారు. బయో డేటా అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్స్,ఆధార్ కార్డు. పాస్పోర్ట్ సైజు ఫోటోస్ వెంట తీసుకురావలని తెలిపారు.

# వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలి

**◆ గద్వాల కలెక్టర్ బి.యం. సంతోష్**



అవగాహన ఒప్పంద పత్రంను అందజేస్తున్న కలెక్టర్ సంతోష్

**గద్వాల టౌన్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** జిల్లాలో వయోవృద్ధుల డేకేర్ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వసతుల కోసం పూర్తిస్థాయి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో వయోవృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్నఅటల్ వయో అభివృద్ధి యోజన" పథకం కింద మంజూరైన వయోవృద్ధుల డే కేర్ సెంటర్‌ను ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించేందుకు అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ అవగాహన ఒప్పందంపై సంతకాలు ప్రక్రియ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా మహిళా,శిశు, వికలాంగుల సంక్షేమ అధికారిణి సునంద, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ జి.రమేష్‌ల మధ్య జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వయోవృద్ధుల కోసం ఏర్పాటు చేసిన ఈ డే కేర్ సెంటర్‌ను ప్రతిష్టాత్మకంగా, ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని సూచించారు. వారికి నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే కాకుండా మానసిక, శారీరక ఉల్లాసాన్ని పెంపొందించే ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.జోగులాంబ గద్వాలజిల్లాలో ఈ సెంటర్ ఆదర్శవంతంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, అవసరమైన వసతుల కోసం తాను పూర్తిస్థాయి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళ శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారిని సునంద, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కోశాధికారి సంగాల అయ్యప్ప రెడ్డి,సభ్యులు విశ్రాంతజిల్లా లెప్రసి అధికారి మల్లికార్జున్, నెట్‌వర్క్ ఇంజనీర్ బందారి పాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మీ సేవ కోసం దరఖాస్తు చేసుకోండి

**మద్దూర్, ఆగస్టు8 ప్రభాతవార్త:** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని దమాగ్నాపూర్ గ్రామానికి మీ సేవ దరఖాస్తు చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ ఎస్ శ్రీను ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థి మండల స్థానికుడై ఉండాలి. వయసు 21 సంవత్సరం నుంచి 44 సంవత్సరాల లోపు అయి ఉండాలి వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన తెలిపారు. ఈనెల 12వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు.

# భూభారతి రెవెన్యూ దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**◆ అదనపు కలెక్టర్ రెవెన్యూ కిమ్యానాయక్**

**శ్రీరంగాపూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** శుక్రవారం శ్రీరంగాపూర్ తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఉద్యోగుల అటెండెన్స్ రిజిస్టరును తనిఖీ చేశారు. కార్యాలయ సమయానికి ఆలస్యంగా వచ్చే ఉద్యోగులను వివరణ ఇవ్వాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఉద్యోగులందరూ నిర్ణీత సమయానికి కార్యాలయానికి హాజరుకావాలని కార్యాలయ క్రమశిక్షణను పాటించాలని సూచించారు విధుల్లో ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. అలాగే రికార్డు గదిలోని రికార్డులను సక్రమంగా భద్రంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.

# భోజనం బాగుందా అమ్మ..

**ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా..**

**కస్తూర్బాను సందర్శించి విద్యార్థులతో మాట్లాడిన కమిషనర్ లక్ష్మారెడ్డి**



విద్యార్థినులతో మాట్లాడుతున్న కమిషనర్ లక్ష్మారెడ్డి

**జడ్చర్ల, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఆహారం నాణ్యతగా వడ్డిస్తున్నారా అమ్మా.. హాస్టల్లో ఏమన్నా ఇబ్బందులు ఉన్నాయా అని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి విద్యార్థినులను అడిగి తెలుసు కున్నారు. మున్సిపల్ పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యా లయ జడ్చర్ల హాస్టల్‌ను కమిషనర్ సందర్శించారు. హాస్టల్లో అన్ని వంటగదులు, వంట సామాగ్రి, స్టాక్ రిజిస్టర్లు, సానిటేషన్ గురించి అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులను భోజన వసతులుఎలావున్నాయి..హాస్టల్‌లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అనిఅడిగి తెలుసుకొన్నారు.అనంతరం విద్యార్థినులతో కూర్చొని సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు.

# భూత్పూర్ మున్సిపాలిటీలో డ్రైడే

**భూత్పూర్,ఆగస్టు 8,ప్రభాతవార్త:** ప్రతీ శుక్రవారం పట్టణ మున్సిపాలిటీ శానిటేషన్‌శాఖ,పీహెచ్‌సీల సంయుక్త ఆధ్వర్యంలో డ్రైడేను శుక్రవారం పట్టణ మున్సిపాలిటీలోని తొమ్మిదోవార్డు బీసీకాలనీ, భూత్పూర్ చౌరస్తా కూడలిలో మున్సిపల్ కమిషనర్ నూరుల్ నజీబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది డ్రైడే నిర్వహించారు.ఈ సందర్భంగా పట్టణంలోని తొమ్మిదోవార్డు బీసీకాలనీలో పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లపై నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. చెత్తాచెదారాలను,డ్రైనేజీలను శుభ్రం చేశారు.వర్షాకాలంలో నీటికి కాచి వడపోసి తాగాలని మైక్‌ద్వారా కమిషనర్ నూరుల్ నజీబ్ వార్డు ప్రజలకు సూచించారు.అనంతరం నిన్నటి వర్షానికి చౌరస్తాలో పేరుకుపోయిన చెత్తచెదారాలను తొలగించారు. బీసీ కాలనీలోని మండల శాఖ గ్రంథాలయం వద్ద పరిసరాలను శుభ్రం చేయించారు.చౌరస్తాలోఆయా షాపుల యజమానులు మట్టిని ఎత్తుగా పోయడం ద్వారా రోడ్డుప్రక్కల ఉన్న రోడ్లు మట్టితో నిండుకుని వర్షం నీరు వెళ్లేందుకుఅడ్డంకులేర్పడుతోందని, యజమానులు తమ షాపుల ముందు మట్టిని కుప్పలుగా పోసే విధానానికి స్వస్తి చెప్పా లని కమిషనర్ నూరుల్ నజీబ్ సూచించారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జి శివప్రసాద్,మున్సిపాలిటీ సూపరిన్ టెండెంట్ నర్సింహులు ఇతర ఉద్యోగులు,పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.




గంథాలయం వద్ద డ్రైడే నిర్వహిస్తున్న మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది

# ఘనంగా పండుగ సాయన్న జయంతి



పండగ సాయన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూర్ ఆగస్టు8, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలో శుక్రవారం రోజు ఆత్మకూర్ మత్స్య కార్మిక సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యకర్త పండుగ సాయన్న జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్మ సహకారమిక సంఘంఅధ్యక్షులు అశ్విని కుమార్, ముఖ్య కార్మికసంఘం నాయకులు నాగరాజు, వెంకటేష్ ,గణేష్, గడ్డమీద శ్రీనివాసులు, తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఊట్కూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల అధ్యక్షుడు కొక్కు గౌతం, మాట్లాడుతూ పండుగ సాయన్న మహబూబ్ నగర్ జిల్లా నవాబ్‌పేట మండలం మురుగోని పల్లి గ్రామంలో తాయమ్మ అనంతయ్య పుణ్య దంపతులకు జన్మించాడు ఈయన నిజాం పాలనలో ఒక దళాన్ని ఏర్పాటు చేసుకొని పేద ప్రజల పక్షాన నిలబడ ంతూ పెత్తందార దోరాల దేశ్ముఖ సంపదను ప్రజలకు పంచేవాడు ఆయన ముదిరాజ్ కులానికి చెందిన వ్యక్తి అయిన కూడా ఆ రోజుల్లోనే బహుజన వాదాన్ని భుజాన వేసుకొని బహుజన రాజ్యాన్ని స్థాపించాలన్న ఉద్యమ కారుడు ఈయనకు తెలంగాణ రాబిన్ హుడ్ అనే బిరుదు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్, శంకర్, ఆర్యన్, నరేష్, అనసూయ, శివమ్మ, నర్సమ్మ పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, ఆగస్టు8 ప్రభాతవార్త :** పండుగ సాయన్న జయంతి వేడుకల్లో జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నాగరాజు ముదిరాజ్, జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షులు కాంత్ కుమార్ ముదిరాజ్ ,పోశల్ వినోద్, పోషల్ రాజేష్, పళ్ళ వెంకట్రాములు మ్యాకల హన్మంతు, డా. కాకర్ల భీమయ్య, గోవిందుగేరి గోపాల్, ఆకులవెంకటేష్, ల్యాబ్ నర్సింహ, సంజీవ్ ప్రకాష్, గుడుగు లక్ష్మన్, రామకృష్ణ భైరంకొండ, దుబాయ్ వెంకట్రాములు పాల్గొన్నారు.

**ధన్వాడ ఆగస్టు8 ప్రభాతవార్త:** పండుగ సాయన్న జయంతి వేడుకల్లో నీరటి నర్సిములు నాయుడు ముదిరాజ్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, నీరటి రామచంద్రయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్, జట్రంగోవర్ధన్ మాజీ ఎంపిటిసి, సంద బాల నర సింహులుఉపాధ్యక్షులు, మాణిక్యాల శివరాములు, సంద బాలరాజు, ఆనంద్, శ్రీహరి, శ్రీనివాసులు, రాజు, రాజశేఖ ర్‌రెడ్డి, రామాంజనేయులు, లక్ష్మన్న, బోడ సత్తయ్య, బోయరవికుమార్, వెంకటయ్య, నారాయణ పాల్గొన్నారు.



**దామరగిద్ద, ఆగస్టు 8 ప్రభాతవార్త :** పండగ సాయన్న జయంతి కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ సభ్యులు నర్సప్ప, అనిల్, శ్రీనివాస్, నరేష్, శ్రీనివాస్, గోపాల్ హన్మంతు, వెంకటప్ప, రాములు, డీలర్ రాములు, చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు

**కృష్ణ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కున్సీ గ్రామంలో ముదిరాజుల ఆధ్వర్యంలో పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నల్ల నరసప్ప ,ముదిరాజ్ కులస్తులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాగణపురం, ఆగస్టు8, ప్రభాతవార్త:** పండుగ సాయన్న జయంతి వేడుకల్లో మండల మత్స్యకారుల సంఘం అధ్యక్షులు సాయిలు, మత్స్యకారుల సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు అని మోని కృష్ణయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్యామరాజు, సామ్య నాయక్, ఆగారం ప్రకాష్, ముదిరాజ్ సంఘం నాయకులు గోనెల శ్రీను, గొడుగు సత్యం, చెన్నయ్య, అనేమోని ఆంజనేయులు ,గోపి, గోనెలరామచంద్రన్, వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజులు పాల్గొన్నారు

**నవాబుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త:** నవాబుపేట మండల పరిధిలోని కొల్లూరు గ్రామంలో పండగ సాయన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని తాజా, మాజీ ప్రజాప్రతి నిధులు, గ్రామ పెద్దలు, యువకులు, ముదిరాజ్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

**వెల్దండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** వెల్దండ మండల కేంద్రంలోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారి అంబేద్కర్ విగ్రహం వద్ద ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పండుగ సాయన్న జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులుమల్లేష్ ముదిరాజ్, నాయకులు లింగం ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, శ్రీను ముదిరాజ్, ఎండి రషీద్, నారాయణ, పుల్లయ్య, శ్రీనుముదిరాజ్, గణేష్ ముదిరాజ్, భరత్ గౌడ్, రామకృష్ణ, శివ తదితరులు ఉన్నారు.



పండగ సాయన్న జయంతి వేడుకలు నిర్వహిస్తున్న దృశ్యం

**మద్దూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పట్టణ కేంద్రంలో శుక్రవారం పండగల సాయన్న జయంతిని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో నెల్లి రాములు, వంచర్ల గోపాల్, పల్లె గడ్డ వెంకటేష్, కుక్కల శ్రీనివాస్, దాసరి చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

**పెబ్బేరు, ఆగస్టు 8 ప్రభాతవార్త:** పండుగ సాయన్న జయంతి వేడుకల్లో పెబ్బేరు మండల అధ్యక్షుడు గోనెల బాలస్వామి, మత్స్యకార సొసైటీ అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య, గోనెల సహదేవుడు, జిల్లా డైరెక్టర్ సొప్పరి బీసుపల్లి, సంగనమోని శ్రీనివాసులు, గొడుగుశాంతయ్య, చింతకాయల భీముడు, వెంకటేష్, ఆనంద్, గోనెల కురుమూర్తి, సురేష్ బాల రాజు, దేవి ప్రసాద్. రాముడు, రఘు, భాను, సాయి, గణేష్ పెబ్బేరు మండల మత్స్యకార సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.













# పాలమూరుకు "నవోదయం"





- 20 ఎకరాల్లో నూతన భవనానికి శ్రీకారం
- బాలానగర్ మండలం పెద్దాయపల్లిలో ఏర్పాటుకు నిర్ణయం
- ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం
- ఈ ఏడాది నుంచి తరగతులు
- ఫలించిన ఎంపీ డికె అరుణమ్మ కృషి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 8 ప్రభాతవార్త :** పాలమూరు విద్యార్థులకు నవోదయం వచ్చింది. దశాబ్దాలుగా వేచి చూస్తున్నా విద్యార్థుల ఆశలు ఫలించాయి. మహబూబ్‌నగర్ జిల్లా బాలానగర్ మండలంలోని పెద్దయిపల్లి వద్ద సర్వేనెంబర్ 40, 42లో నవోదయ నూతన బిల్డింగ్ ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 20ఎకరాల స్థలంలోవిశాలమైన గదులతో అద్భుతమైన ఆటస్థలం అన్ని రకాల వసతులతో నూతన భవనం నిర్మాణానికి శ్రీకారం చుట్టనున్నారు. అయితే ఈ ఏడాది నుంచి తరగతులు ప్రారంభించేందుకు తాత్కాలికంగా ఏర్పాటు చేయనున్న భవనంలోనూ విద్యార్థులకు అన్ని రకాల వసతులు ఏర్పాటుచేయాలని ప్రభుత్వంజిల్లా అధికారులనుఆదేశించింది. పదిమంది విద్యార్థులకు ఒక టాయిలెట్ ఫెసిలిటీ ఉండేలా అన్ని రకాల వసతులతో భవనం ఉండేలా చూసుకోవాలని ఆదేశించింది.

**ఈ ఏడాది నుంచి తరగతులు:** పాలమూరు జిల్లాలో నవోదయ పాఠశాల తరగతులు ఈ ఏడాది నుంచే ప్రారంభించనున్నారు. మహబూబ్‌నగర్ జిల్లా బండమీదిపల్లిలోని పాత డిఆర్డిఓ ఆఫీస్ కాంప్లెక్స్‌లోని దుర్గాభాయ్ మహిళా శిశు వికాస్ కేంద్రంలో తాత్కాలికంగా కొనసాగనున్న నవోదయ పాఠశాల తరగతులు నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**ఫలించిన అరుణమ్మ కృషి:** నవోదయ పాఠశాల ఏర్పాటుకు ఎంపీ అరుణమ్మ చేసిన కృషి పట్ల జిల్లా ప్రజల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల కంటే ముందు నుంచి కూడా ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల ఏర్పాటు చేయాలని అందుకు తన పూర్తి సాయి శక్తుల కృషి చేస్తానని ఎంపీ చెప్పారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్‌కు నవోదయ పాఠశాల మంజూరు కావడంతో జిల్లా ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంపీ డికె అరుణమ్మకు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నారు. పెద్దాయపల్లిలో నవోదయ స్కూల్ ఏర్పాటు చేసినందుకు గాను ఎంపీ డికె అరుణమ్మకు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**దామరగిద్ద, ఆగస్టు 8 ప్రభాతవార్త:** దామరగిద్ద మండల కేంద్రంలోని గీతం పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థి విద్యార్థినులు ఒకరికి ఒకరు రాఖీలు కట్టుకొని రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు నువ్వు నాకు రక్షా నేను నీకు రక్ష మనమందరం కలిసి దేశానికి రక్షాఅని దేశభక్తిని చాటారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ ఉపాధ్యాయులు మాధవి, దత్తు, సుభాన్, నరసింహారాజు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు

**నవాబుపేట, ఆగస్టు 8 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జయరాం నాయక్ ఆర్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయడం తల్లులకు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తల్లిపాలు బిడ్డకు మొదటి టీకాగా పనిచేస్తుంది తల్లిపాలు తొందరగా జీర్ణం అవుతాయి పాలలో అనేక రకాల పోషకాలు విటమిన్లు ఉంటయని తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు క్షేమమని వివరించారు. బిడ్డకు ఆరు నెలల వయసు నిండేదాకా ఎటువంటి ఆహార పదార్థాలు ద్రవ పదార్థాలు ఇవ్వకూడదు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పడం జరిగింది. తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉంటుంది ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాల వయసు నిండే వరకు తల్లిపాలు కొనసాగించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో జయరాం నాయక్ ఆర్ఐ రామాంజనేయులుసిడిపిఓ సూపర్‌వైజర్, అంగన్వాడీ టీచర్లు, ఆయాలు తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

## నవోదయలో సీటు సాధించిన విద్యార్థి

**బిజినపల్లి ఆగస్టు 8 ప్రభాతవార్త :** వట్టెం జవహర్ నవోదయ విద్యాలయంలో శాయిన్ పల్లి గ్రామానికి చెందిన ఎన్ గౌతమ్ ఏడవ తరగతిలో సీటు సాధించాడు. గత ఏడాది నిర్వహించిన ప్రవేశ పరీక్షలో విద్యార్థి గౌతమ్ తన ప్రతిభను చాటినట్టు పాఠశాల కరస్పాండెంట్ గోపాల్ రెడ్డి తెలిపారు. నవోదయ లో సీట్ సాధించిన విద్యార్థి , తల్లిదండ్రులు లక్ష్మీనరసింహులను మాజీ సర్పంచ్ మస్కూరి అవంతి శంకర్ అభినందించారు. పాఠశాల ప్రిన్సిపల్ పద్మ, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, శ్రీనివాస్‌లు సీటు సాధించిన విద్యార్థిని అభినందించారు.

## హైమాస్ట్ లైట్లను ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్

**మద్దూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మద్దూర్ పట్టణ కేంద్రంలో చౌడేశ్వరి దేవి ఆలయం దగ్గర హైమాస్ట్ లైట్లను మద్దూర్ మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ ప్రారంభించారు. అనంతరం సింగిల్ విండో చైర్మన్ నరసింహ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి గల్లీలో హైమాస్ట్ లైట్లను మంజూరు చేయించారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోస్గి మార్కెట్ కమిటీ చైర్మన్ బుద్ధి బీములు, మాజీ జెడ్పిటిసి రఘుపతి రెడ్డి, రైతుల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శిక్షణ తరగతులను ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలి

### టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్

**శ్రీరంగాపూర్, ఆగస్టు8 ప్రభాతవార్త:** శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని సర్వవర్గ సామూహిక భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) వనపర్తి నియోజకవర్గ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్, జిల్లాఅధ్యక్షుడు మాధవరావు, నియోజకవర్గ అధ్యక్షుడు విజయ్ కుమార్, జిల్లా కార్యదర్శి రాజు, జిల్లా హెల్త్ కో కన్వీనర్ వెంకటేష్ గౌడ్, జిల్లా సహాయక కార్యదర్శి నరేష్ గౌడ్, రాష్ట్ర అవుట్ సైడ్ సభ్యులు శ్రీనివాసరావు, ఈసీ నెంబర్ ఎం. రంగస్వామి నాయుడు, జిల్లాకోశాధికారి మన్యం, నియోజకవర్గం అధ్యక్షుడు విజయ్ కుమార్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు శివసాగర్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బాలరాజు, కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ మాట్లాడుతూ వచ్చే నెల సెప్టెంబర్ మొదటి వారంలో జర్నలిస్టులకు శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయంలో శిక్షణ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులను ప్రతి జర్నలిస్టు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మెరుగైన వైద్య సేవలను అందించేందుకు హెల్త్ కన్వీనర్ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందని తెలిపారు. విద్య వైద్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా జిల్లా రాష్ట్ర నాయకత్వం ఎల్లప్పుడూఅందుబాటులో ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు శ్రీరంగాపూర్ జర్నలిస్టుల సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు రంగస్వామి నాయుడు, వెంకటేష్ గౌడ్, వేణుగోపాల్, శివసాగర్, బాలరాజు, నరేష్‌గౌడ్, శ్రీనివాసులు, నరేష్, ఆచారి, హరీష్ గౌడ్, నారాయణ శరత్ తదితరులు పాల్గొన్నారు.



కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న పాత్రికేయులు

# భక్తిశ్రద్ధలతో వరలక్ష్మి వ్రతాలు





వరలక్ష్మి వ్రతం నిర్వహిస్తున్న దృశ్యం

**భూత్పూర్, ఆగస్టు 8, ప్రభాతవార్త:** ప్రతీ ఏటా శ్రావణ మాసం చివరి శుక్రవారం జరిపే వరలక్ష్మి వ్రతాలు, ప్రత్యేక పూజలు శుక్రవారం భూత్పూర్ పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో మహిళలు, బాలికలు ఘనంగా నిర్వహించారు. ఇంట లక్ష్మీదేవిమూర్తుల్ని ప్రతిష్టించుకుని ప్రత్యేక వ్రతాలు, పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవాలయాల్లో ప్రత్యేవ్రతాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ఉపవాస దీక్షలతో అమ్మవారిని కొలిచే చుట్టుప్రక్కల అమ్మలక్కల్ని పిలిచి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

**వెల్దండ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో వరలక్ష్మి వ్రతాలు, ప్రజలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని గుండాల అంబ రామలింగేశ్వర స్వామి దేవాలయాన్ని కరీంనగర్ డిస్ట్రిక్ట్ జడ్జీ కవిత, కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ తాలూకా కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్‌రెడ్డి, మెంబర్ అరుణ్‌నాయక్, ఆలయ అర్చకులు కృష్ణయ్య శర్మ, శివప్రసాద్ శర్మ, సంతోష్ శర్మ, నరహరి శర్మ, దేవాలయ సిబ్బంది కిషన్‌తో పాటు తదితరులున్నారు.

**ఉప్పునుంతల, ఆగస్టు8 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉప్పునుంతల శ్రీ కేదారేశ్వర ఆలయంలో శుక్రవారం ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతాలు, పూజలు చేశారు. అదేవిధంగా మండలంలోని వెల్టూరు, పెనిమిళ్ళ, తిప్పాపూర్, మామిళ్ళపల్లి, లక్ష్మాపూర్ గ్రామాలలో సామూహిక వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు.

**దేవరకద్ర, ఆగస్టు8 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలం గోపన్‌పల్లిలో ప్రముఖ పురోహితులు శ్రీ మఠం సూగయ్యస్వామి ఇంట్లో వరలక్ష్మి వ్రతం శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**పెబ్బేరు, ఆగస్టు8 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా ప్రతిష్టించిన శ్రీలలితా త్రిపుర సుందరి దేవి అమ్మవారి సన్నిధానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మి వ్రతమహోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే. ఈశ్వర్, అన్న ప్రసాద వితరణ చైర్మన్ కర్నాటి శ్రీనివాస్‌గౌడ్, కమిటీ సభ్యులు పున్న. శ్రీనివాసులు, వీరబోజ్జ చారి, కిషోర్, ప్రదీప్, మధు, బుజ్జి, వేణు, నారాయణ, గుర్రంగడ్డ బాలరాజు, పండ్లరాజు, శాంతన్న, బాలగౌడ్, నవీన్ పాల్గొన్నారు.

**నారాయణపేట టౌన్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** నారాయణపేట పట్టణంలోని శక్తి పీఠం శ్రీసంత్ మఠమూల మహా సంస్థానంలో శుక్రవారం అత్యంత వైభవంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాలతో బాటు హంసవాయిని పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షులు రతంగపాండు రెడ్డి, హంసవాయిని ప్రిన్సిపాల్ రాజేష్ కుమార్, సమృత, అమల, విజయ, శామినా ఉషారాణి ప్రధానాచార్యులు దత్తుచౌదరి, ఆచార్యులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి ఆగస్టు7 ప్రభాతవార్త:** వరలక్ష్మి వత్రాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామాల్లోని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాల్లో తీర్థ ప్రసాద, అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఇళ్లలో వరలక్ష్మి వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో ఆచరించారు.

**మద్దూర్, ఆగస్టు 8 ప్రభాతవార్త :** ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజు వరలక్ష్మి వ్రతం పూజ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం దగ్గర ఘనంగా నిర్వహించారు. శోభారాణి, శైలజ, గాయత్రి, శివకుమారి కిరణ్, మీనా పాల్గొన్నారు.

**మక్తల్ టౌన్, ఆగస్టు 8ప్రభాతవార్త:** మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి 108 రకాల చీరల తో ప్రత్యేక అలంకరణ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య మహిళా సంఘం గౌరవ అధ్యక్షులు కొత్త మీరాబాయి, మహిళ సంఘము అధ్యక్షురాలు మనసాని సరళ, సెక్రటరీ లంకాల సుజాత, కోశాధికారి శెట్టి శిరీష, బోరిశెట్టి పద్మ, కట్ట ఉషారాణి, అగ్లర్ రేఖ, కల్వల ప్రసన్న, సృజన, కిర్తి, నిర్మల, ప్రత్యూష, లంకాల సుజాత, ఇతర మహిళా సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు చెక్కుల పంపిణీ

**బిజినేపల్లి, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఆర్థిక సహాయం అందించడం ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్‌రెడ్డి అన్నారు . ఆయా గ్రామాలకు సమందించిన కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారు, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మిద్దె రాములు అమృత్ రెడ్డి తిరుపతయ్య రామకృష్ణ వెంకటస్వామి రామచందర్ నాయక్ ,చంద్ర గౌడ్, నరేందర్‌గౌడ్ ఈశ్వర్, నజీర్ పాషా, పరశురాములు తదితరులున్నారు.



## కానిస్టేబుల్ రాకేష్ కేసులో మరో ఇద్దరు రిమాండ్



విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్పి వెంకటేశ్వరరావు

**వనపర్తి, ఆగస్టు8, ప్రభాతవార్త:** ఇటీవల కానిస్టేబుల్ రాకేష్ పలువురు కానిస్టేబుల్ల పేర్లపై నకిలీ డాక్యుమెంట్లు సృష్టించిన కేసులో ఈనెల 5న బండారు రాకేష్ తోపాటు ఐదుగురిని రిమాండ్‌కు పంపించిన సంఘటన విధితమే. కాగా శుక్రవారం రాకేష్ భార్య మమతతో పాటు మరో కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డినీ రిమాండ్‌కు పంపినట్లు డిఎస్పి వెంకటేశ్వర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధిక సంపాదనకు ఆశపడి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో అధిక లాభాలు వస్తాయని తోటి ఉద్యోగులతో పాటు వ్యాపారస్తులను పలువురిని మోసం చేసినట్లు వివరించారు. రాకేష్ చేసిన మోసాలను భార్య మమత ఖండించకపోగా కుట్రలో భాగమై భర్త రాకేష్‌కు సహకరించినట్లు ఆయన తెలిపారు. మరో కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డి భద్రతలో ఉద్యోగం చేస్తూ ఇంటికి సంబంధించిన పత్రాలు సమర్పించడంలో జాప్యం జరిగిన రాకేష్ కు పూర్తిగా సహకరించినందున తనను కూడా రిమాండ్‌కు పంపడం జరుగుతుందని అన్నారు. ఒకే ఇంటిని పలువురు పేర్ల మీద అగ్రిమెంట్లు సృష్టించి ఒకేసారి పెద్దఎత్తున రుణాలు పొందడంలో సహకరించిన భార్య మమతను, కానిస్టేబుల్ శ్రీకాంత్ రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపుతున్నట్లు డిఎస్పి తెలిపారు. బండారి రాకేష్ బాధితులు ఎవరైనా ఉన్నట్లయితే నేరుగా న్యాయస్థానాన్ని సంప్రదించాలని సూచించారు. సమావేశంలో సిఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

## యూరియా కొరత లేకుండా చుడాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

అన్ని ఫర్టిలైజర్ దుకాణాలు, పిఎసిఎస్‌లలో సేల్ రిజిస్టర్‌లను తనిఖీ చేయాలన్నారు. ఈ విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ఒక ఎకరానికి రెండు బస్తాలు మాత్రమే విక్రయించాలని, ఒకవేళ ఎవరైనా రైతులకు అదనంగా కావాలంటే మళ్ళీ 15రోజుల తర్వాత వచ్చితీసుకోవడానికి అవకాశం ఉంటుందని సూచించారు. రైతులకు యూరియా విక్రయించేటప్పుడు పట్టాదార్ పాస్‌బుక్ సేకరించాలన్నారు. ఇష్టం వచ్చినట్లుగా యూరియా బస్తాలను విక్రయించడానికి వీల్లేదని సూచించాలన్నారు. మండల వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు ఫర్టిలైజర్ దుకాణాలు, పిఎసిఎస్‌లలో తనిఖీలు చేస్తూ ఉండాలని, స్టాక్ బోర్డులను, రిజిస్టర్లను తనిఖీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులుగౌడ్, మండల వ్యవసాయ అధికారులు, ఏఈవోలు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని యువకుడు మృతి

**లింగాల, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఫ్యాన్ కొక్కానికి ఉరి వేసుకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన లింగాల మండలంలోని అంబట్ పల్లి గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. గురువారం ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అంబట్ పల్లి గ్రామానికి చెందిన గైరమోని శివరాం (18) అనే యువకుడు గ్రామంలోనే వాళ్ళ తాత నాన్నమ్మ దగ్గర మృతుడు శివరాం, అతని అన్న అంజీ ఇద్దరు గ్రామంలోనే ఉంటూ మృతుడు శివరాం ట్రాక్టర్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. అతని తల్లి దండ్రులు గత నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌కు బతుకు దెరువు కోసం వలస వెళ్లారు. మరణవార్త విన్న తల్లిదండ్రులు హైదరాబాద్ నుంచి వెంటనే అంబట్ పల్లి గ్రామానికి చేరుకుని కుమారునిమృతికి అతనిస్నేహితులుగోరంట్ల సురేష్, తులసి గణేష్, చుక్క రవిలపై అనుమానంతో మృతుని తండ్రి గైరమోని నిరంజన్ ఫిర్యాదు చేశాడు. అనుమానాస్పదగా మృతిగా కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్లు గౌడ్ తెలిపారు.

## ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న స్వామినాథ్‌ను పరామర్శించిన మంత్రి

**నర్వ, ఆగస్టు8 ప్రభాతవార్త:** హైదరాబాదులోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరికల్ మండలం కన్మనూరు గ్రామ కాంగ్రెస్ నాయకుడు స్వామినాథ్‌గౌడ్‌ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పరామర్శించారు. గతకొన్ని రోజులుగా నిరో ప్రాబ్లంతో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకున్న మంత్రి నేరుగా ఆసుపత్రికి చేరుకొని ఆయనకు అందిస్తున్న చికిత్స గురించి వైద్యులనుఅడిగి తెలుసుకున్నారు. స్వామినాథ్‌కి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకుమంత్రి సూచించారు. స్వామినాథ్ త్వరగా కోలుకుంటాడనికుటుంబ సభ్యులకు మంత్రి ధైర్యాన్నిచ్చారు.

## ఎరువుల అమ్మకాలను ఈపీవోఎస్ ద్వారా బయోమెట్రిక్ విధానంలోనే జరిపించాలి

**లింగాల, ఆగస్టు8 ప్రభాతవార్త:** ఎరువుల అమ్మకాలను తప్పనిసరిగా ఈపీవోఎస్ ద్వారా, బయోమెట్రిక్ విధానంలోనే జరిపించాలని జిల్లా వ్యవసాయాధికారి ఎన్ యశ్వంతరావు అన్నారు. శుక్రవారం మండలంలోని సింగిల్ విండో కార్యాలయంలోని ఎరువులను అచ్చంపేట ఎడిఏ చంద్రశేఖర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, ఎరువుల అమ్మకాలు, నిల్వలు, లాజర్ సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగాపరిశీలించారు. అనంతరం జిల్లా వ్యవసాయాధికారి ఎన్‌యశ్వంతరావు మాట్లాడుతూ ఎరువులను రైతులు తమ ఆధార్ కార్డు ఆధారంగా కొనుగోలు చేయాల్సి ఉంటుందని తెలిపారు. రైతులు తమ భూమికి సరిపడు ఎరువులు వాడాలని, మోతాదుకుమించి ఎరువులు వాడరాదని హెచ్చరించారు. ఎరువుల సరఫరాలో పారదర్శకత కల్పించడంలో పాటు రైతులకు అవసరమైనసమాచారం అందించేందుకు తోడ్పడాలని అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీలో వ్యవసాయాధికారి గుందూరుఅనిల్ ,అచ్చంపేట వ్యవసాయాధికారికృష్ణయ్య, బల్మూరు వ్యవసాయాధికారి నరేష్, పిఎసిఎస్ సీఈఓ పాండు రైతులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకుడు

**ఊట్కూర్, ఆగస్ట్ 8 ప్రభాతవార్త:** ఊట్కూర్ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యుడు ఎం.డి షేక్ షమీ హుల్ల, గతంలో బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంగ్రెస్ పార్టీలో చేరి తిరిగి బిఆర్ఎస్ పార్టీ సొంత గూటిలోకి మళ్లీ రావడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి, సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరి కండువా వేసుకోవడం జరిగింది.

## ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**నర్వ, ఆగస్టు 8 ప్రభాతవార్త:** ఉందెకోడ్ గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎనుకున్నట్లు ఎమ్మార్పీఎస్ నారాయణపేట జిల్లా ఇన్చార్జి మంద నరసింహ మాదిగ తెలిపారు. ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో, మండలాల్లో, గ్రామాల్లో నూతన కమిటీలు ఎన్నుకోవాలని ఆదేశాలు మేరకునూతన కమిటీలు వేయడం జరుగుతుందన్నారు. ఎమ్మార్పీఎస్ఉండేకోడ్ గ్రామ నూతన కమిటీ అధ్యక్షుడిగా ఫోటోగ్రాఫర్ శ్రీనివాసులు తోపాటు మరో 10 మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు ప్రభాకర్, ఈటె రామకృష్ణ, చంద్రకాంత్, హనుమంతు తదితరులుపాల్గొని విజయవంతం చేసినట్లు ఎంఎస్పి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య పేర్కొన్నారు.